Regd. No H 18.

విడిప్రతి 0-30 పై.

శుక్రవారం 7-8-70

కంటద్దాలు

డాక్టర్లు నిర్ణయించిన కంటద్దములు, ప్రేములు అనుభవముగల పనివార లచే సరసమగు ధరలకు విక్రయించబడును.

టి. వి. యం. కృష్ణారావు.
A. M. Inst. B.E.
శారదా రేడియో ఆప్టికల్స్,
(వేలూమొదలియార్ వర్క్‌షాపు ప్రక్కన)
ట్రంకురోడ్డు — నెల్లూరు.

సమాజము

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 31

నెల్లూరు శ్రీ లీలామహల్లో
7-8-70 శుక్రవారంనుండి

The Southern Star
మృగద్వీపరత్నదోపిడి

ఆఫ్రికా అడవి మృగాలతో నిండిన అత్యంత రమణీయ కలర్‌చిత్రం

మేగోరె తపస్సు ఫలించింది- జి.ప. అభ్యర్థిత్వం లభించింది!



ఉ. వకథ అడ్డంతిరిగింది. చంద్రశేఖర రెడ్డి నిష్క్రమించాడు; మేనకూరు గోపాల కృష్ణారెడ్డి అభ్యర్థిగా ప్రవేశించాడు. మొత్తానికి ఎన్. సి. అనుమానాలు నిజమయ్యాయి; మేగోరె శ్రమ తపస్సు ఫలించింది, అర్థనాదం వినిపించింది, సడలని పట్టుదల సత్ఫలితాలనిచ్చింది. ఉ. ప. చే ర్మె ఆ అభ్యర్థిత్వానికి సంబంధించి హైదరాబాదు ప్రహసనం పరిసమాప్తమైంది; నెల్లూరు నాటకం ప్రారంభమైంది.

—కొరవ 7 వపేజీలో



ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 61 జన్మదినోత్సవ సందర్భంగా ప్రకటింపబడిన అభినందన సందికను గవర్నరు ధర్మాభాయ్‌దేశాయ్‌గారు మొన్న 28 తేది హైదరాబాదులో ఆవిష్కరించారు. గవర్నరువెనుక నిలబడివున్న శ్రీ బ్రహ్మానందరెడ్డి జన్మదినోత్సవ కమిటీ అధ్యక్షులైన ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య. ఈసందర్భంలోనే 'బ్రహ్మానందయాత్ర' పేర కపిల రాపర్తిగారు వ్రాసిన 380 పేజీలు, 15½ రూపాయల ఖరీదైన బ్రహ్మానందరెడ్డి జీవితచరిత్రగ్రంథంకూడా వెలువరింపబడింది. బ్రహ్మానందరెడ్డిగారిభార్య శ్రీమతి రాఘవమ్మనుకూడా ఈచిత్రంలో చూడవచ్చు.

7-8-70 తేది శుక్రవారం సాయంకాలం 3-30 గంటలకు

నెల్లూరు ట్రంకురోడ్డునందు

ప్రశస్తమైన

బాంబే డైయింగ్ మిల్స్ వస్త్రాలయం

ప్రారంభోత్సవము జరుపబడును.

తాము దయచేసి సందర్శించ ప్రార్థన.

అమ్మబడును

నెల్లూరు కాపువీధిలో, అంబర్‌ఖానా ప్రక్కన డోరు నెం 174 కుగల 13 అంకణముల పెంకుటిల్లు, 28 అంకణముల ఖాళీస్థలము అమ్మబడును. కావలసినవారు ఈ అడ్రసుగలవారిని సంప్రదించవలెను.

దుండి శేషురెడ్డి,
గండవరం,
కోవూరు తాలూకా – నెల్లూరుజిల్లా.

Address Phone: Res. 330

A MadhusudanaReddy
W/16; Door No. 559
Nagulamitta Road,
NELLORE-1 (A. P.)

Building for Sale
AT
W/16 Door No. 448/25A;
Ramamoorthi nagar,
NELLORE (Town)

Rs. 45,000/-
No bargains

నరసాపురం సబుకోర్టులో

Sc 17-/64 E. P 31/68

కందాళం తిరునారాయణరవిబాబు –వాది
ఈద వెంకటరత్నం –ప్రతివాది

ఈనెంబరు డిక్రీబాకీకి దిగువ షెడ్యూలులోని స్థిరాస్తులు సైకోర్టువారిచే 9-9-70 తేదీ వుదయం 11 గంటలు లగాయతు వేలంవేయబడును గాన కావలసినవారు పాడుకొనవచ్చును.

షెడ్యూలు: పశ్చిమగోదావరిజిల్లా, నరసాపురం తాలూకా నరసాపురం సబుడి.లో చేరిన నవరసపురం గ్రామం లా. 1. జిరాయితీ మెరక అర్. యస్. నెం. 178/9 కు పూరా యు 1-47 టుకు 59 ద. 3. మీ 29 ద. మీ. (2) జిరాయితీ మెరక అర్. ఎస్. నెం. 178/8 పూరా యు 0-46 టుకు 18 ద. 3. మీ. 55 ద. మీ. వెరశి యు 1-93 టు భూమిన్నీ నానావిధ ఫలవృక్షములున్నూ 1-వ బటం అమీనాకిమ్మతు రు 5880 లు. డి. హో. కిమ్మతు 17-4-64 తేదిని ప్రతివాది కందాళం శతకోర్తి అమ్మగార్కి వ్రాయించి యిచ్చిన తనఖాబాకీ రూ. 1500 లుకు లోబడి రూ 2000 లు. 2-వ బటం: అమీనా కిమ్మతు రూ 1340 లు. డి. హో. కిమ్మతు రూ 1000 లు.

— కె. వి. రాఘవాచారి, అడ్వకేటు.

బనగానిపల్లె డి. ము. కోర్టులో

స్మాల్‌కాజ్ నెం. 35/69
ఇ. పి. నెం. 44/70

రామిరెడ్డిగారి చిన్నవెంకటరెడ్డి –వాది
గాండ్ల బాలమ్మవగైరా –ప్రతివాద్లు

యీ డిక్రీబాకీకిగాను ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని ఈ కోర్టువారి యెదుట బహిరంగముగా 3-9-70 తేదిన వేలం వేయబడును. కావలసిన నవారు దారులు వచ్చి కొనవచ్చును.

షెడ్యూలు: కర్నూలు డి. బనగానిపల్లె తాలూకా వెంకటాపురంగ్రామం ప్రతివాద్లు స్వాధీనంలోవున్న రేటు గాండ్ల పెద్దవెంగన్నతాలూకుఆస్తివివరం: స.నెం.56/6పై యు. 0-3 (0-12) 0-2-0 కల్లం. తూ, గాండ్ల పుల్లయ్యవగైరా కల్లం. ప. గాండ్ల పొగరేటి సుబ్బరాయుడు కల్లం. ఉ.గాండ్ల పెద్దపుల్లయ్య చిన్నపుల్లయ్యదేను, ద.రస్తా.

-కె. మద్దులేటిరెడ్డి,
వాది అడ్వకేటు.

జమీన్‌రైతు

శ్రీ సాధారణ శ్రావణ శుద్ధ పంచమి 7-8-70

భూమి దురాక్రమణ

రాజకీయపార్టీలు, రాజకీయవాదులులేకుంటే దేశం బాగుపడేట్లుంది; ప్రజలు సుఖపడేట్లున్నారు. దేశంలోని ప్రతి అనర్థానికీ వీరే కారకులన్నా తప్పుకాబోదు. రాజకీయ పార్టీలన్నా, రాజకీయ వాదులన్నా ప్రజల్లో ఇటువంటి వ్యతిరేకాభిప్రాయం గాఢంగా ఏర్పడింది. మన దేశంలో ప్రజలకోసం రాజకీయ పార్టీలుకాదు, రాజకీయ పార్టీలకోసం ప్రజలేమో ననిపిస్తున్నది.

రాజకీయ పార్టీలవల్ల, రాజకీయ వాదులవల్ల ప్రజలు చెడ్డనుతప్ప, మంచిని నేర్చుకున్న దేముంది? జీవితంలోని ఏ రంగంలో చూచినా స్వార్థము, సంకుచితత్వము, చట్టధిక్కారము, అవినీతి, అక్రమము తప్ప ఇంకేమీ కనబడడంలేదు. ప్రతి చెడ్డపనీ రాజకీయవాదులు తాము చేసి చూపుతున్నారు; ప్రతిచెడ్డను వారు నేర్పుతున్నారు, ప్రోత్సహిస్తున్నారు. రాజకీయంగా బ్రతకడానికి, శాశ్వతంగా పదవులను అంటిపెట్టుకొని వుండడానికి, ఎదురులేకుండా అధికారాన్ని చెలాయించడానికి రాజకీయవాదులకు అన్నిరకాల అవినీతి అక్రమ పద్ధతులు అవసరమవుతున్నవి. అవి అనుసరించనివాడు, అనుసరించలేనివాడు పతనమైపోవడం జరుగుతున్నది. ఈ వాతావరణంలో ఎంత మంచివాడికైనా 'దిమ్మతెగులు' పుడుతున్నది. అందువల్లే ప్రజాహిత జీవితము ఆపాదమస్తకం కలుషితమై పోయింది.

రాజకీయవాదులవలెనే, రాజకీయపార్టీలు కూడా బ్రతకడానికి అనేకతిప్పలు పడవలసివస్తున్నది, పడరానిపాట్లు పడవలసివస్తున్నది, అడ్డదిడ్డంగా వ్యవహరించవలసివస్తున్నది, అవతారాలను మార్చవలసి వస్తున్నది- ఇకాటీమటి ఎన్ని అప్రాచ్యపువనులు, అప్రతిష్టపు కార్యాలు వున్నాయో, అన్నిచేస్తున్నారు. ఇందులో మినహాయించదగిన పార్టీలేదు; కాంగ్రెసుమొదలు కమ్యూనిస్టుపార్టీవరకు 'భూమికోసం కోతివిద్యలు' అనుసరించేవే. ఏ చెడ్డతనమైనా, ఏ అవినీతైనా పరవాలేదు, కొంతవరకు సహించవచ్చు; సర్దుకోవచ్చు. కాని శాసనధిక్కారము, చట్ట అవిధేయత దేశోపద్రవకరమైనవి; ప్రజావినాశనకరమైనవి. మనదేశాన్ని పీడిస్తున్న అన్ని సమస్యల్లో ప్రధానమైనది ప్రభుత్వమన్నా, చట్టమన్నా, నిబంధనన్నా లక్ష్యం లేకపోవడం, గౌరవం లేకపోవడమే. దీనివల్ల దేశంలో మామూలు జీవితానికి కరవు ఏర్పడుతున్నది. ఈ ప్రమాదాన్ని ఎంత తొందరగా అరికట్టగలిగితే దేశానికి అంత మంచిది.

ఈ చట్ట ధిక్కారపు ప్రవృత్తిలో తాజా అంశం భూములను దురాక్రమించుకోవడం. కమ్యూనిస్టుపార్టీ ఈ వుద్యమ కర్త. దానితో సంయుక్త సోషలిస్టుపార్టీ; ప్రజాసోషలిస్టుపార్టీలుకూడా పోటీ పడుతున్నాయి. అంతేకాక, జయప్రకాష్ నారాయణవంటి సర్వోదయ నాయకులు కూడా దీనిని చేపట్టుతున్నారు. ఈ భూదురాక్రమణ వుద్యమం వెనుక పవిత్రమైన వుద్దేశ్యంవున్నా కొంతవరకు సమర్థించవచ్చు. కాని రాజకీయమైన దురుద్దేశ్యంతప్ప, భూమిలేని పేదలకు భూవసతి కల్పించడమనే సత్సంకల్పంలేదు. కేవలం పేదప్రజల్లో ఆశలు రేకెత్తించి, వాళ్ళలో గంగవెర్రులెత్తించి, తద్వారా తమ రాజకీయప్రయోజనాలను పొందడం తప్ప, ఇంకో వుద్దేశ్యం లేదు.

భూదాహం మన దేశంలో చాలకాలంగా వుంది. భూమిమీద ఆధారపడిన ప్రజలం ఎక్కువ; భూమితక్కువ. వున్న భూమి కూడా తక్కువమంది స్వాధీనంలోవుంది. అందువల్ల భూమిలేని పేదవారిలో అసంతృప్తి వుంది. భూసంస్కరణలు, భూదానాలకు పేదవారిలోని ఈ అసంతృప్తిని గుర్తించడమే కారణం. భూ సంస్కరణలను ప్రభుత్వాలు చేపట్టి చాలకాలమైంది. శాసనాలైతే చేశారుకాని, సంస్కరణలు మాత్రం అమలుజరగలేదు. పేర్లు మారి వుండవచ్చుకాని, భూస్వాముల ఆధీనంలో వుండినభూమి భూసంస్కరణల శాసనం తర్వాతకూడా చెక్కుచెదరలేదు. భూమికోసం ఏర్పడిన అసంతృప్తికంటే, దీనివల్ల అసంతృప్తి ఎక్కువైంది. బంజరు భూముల పంపకాన్నికూడా ప్రభుత్వాలు చేపట్టాయి. ఇరవైఏళ్ళు దాటినా, అది ఇంకా కొనసాగుతూనేవుంది. సాగుకు పనికివచ్చి, పంపకానికి అనువుగావున్న భూమి ఎంతవుండేది; అది ఎంతమందికి పంచవచ్చునేది లెక్కలు తేలవు. వున్న భూమిపోను, భూమిరానివారికి ఇంకేదారి చూపవలెననేదీ ప్రభుత్వాలకు తెలియదు. అంటే భూసమస్యకు సంబంధించి ప్రభుత్వాధిపతులకు నిర్దుష్టమైన అభిప్రాయాలు లేవు; చిత్తశుద్ధిలేదు; చేయాలనే వుత్సాహమూలేదు. ప్రజలనుమభ్యపెట్టడానికో, ప్రచారంచేసుకోడానికో, తాము అభ్యుదయవాదులమనిపించుకోడానికో తప్పితే; ఇది అసంఖ్యాకులైన పేదప్రజల జీవన సమస్యనే గుర్తింపులేదు. అందువల్లనే భూమిసమస్య పరిష్కారం కాలేదు; అసంతృప్తి ఆగ్రహంగా మారడంతప్ప, సమసిపోలేదు. కమ్యూనిస్టుపార్టీవంటి అతివాద అల్పసంఖ్యాక పార్టీల ప్రచారాలకు, వుద్యమాలకు అవకాశం కల్పిస్తున్న పరిస్థితి ఇది.

కేవలం భూ సంస్కరణలవల్లనే భూములులేని పేదవారందరికీ తృప్తి దొరకదు. కేవలం బంజరుభూముల పంపకంవల్లనే పేదవారి బ్రతుకులు బాగుకావు. కుటుంబానికి ఒక ఎకరో, లేక ఒక వ్యక్తికి ఎకరో ఇచ్చినదానివల్ల సరిపోదు. ఆ ఇచ్చిన భూమి సాగుయోగ్యంగా వుండాలి; అది సాగుకురావాలి; అందులో ఫలితంరావాలి; ఆ పేదవాడి బ్రతుకు తెరువుకు కొంతవరకైనా అది వుపకరించాలి. భూసమస్యకు సంబంధించిన ఈ అంశాన్నిగూర్చి వుద్యమాలు లేవదీస్తున్న పార్టీలుకాని, ప్రభుత్వాలుకాని ఎంతవరకు ఆలోచిస్తున్నాయో, దీనికి ఎంతవరకు ప్రాధాన్యతిస్తున్నాయో సందేహమే. భూ పంపకం పూర్తికాలేదు; ఇచ్చినభూమి వుపయోగానికి రాలేదు; కేవలం భూమిమీద బ్రతుకులు సాగని వారికి వుపవృత్తులు రాలేదు. ఈ సమస్యంతా గందరగోళంతోనే ప్రారంభమైంది, గందరగోళంగానే నిల్చిపోయింది.

ఇదివరకటికీ ఇప్పటికీ ఒకమార్పు గోచరమవుతుంది. 'ఐదెకరాలు – ఆవుదూడ' నినాదంవచ్చిన 1952 ప్రాంతంలో ఈ సమస్య కాస్త అవహేళనగానే చూడబడేది; ఇప్పుడు దీని అవసరాన్ని ప్రతి ఒక్కరు గుర్తిస్తున్నారు, శీఘ్రంగానే పరిగణిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా ఏదో తొందరగా చేసివేయక తప్పదనే అభిప్రాయంలో వున్నాయి. ప్రభుత్వాలను తొందరచేయడానికి, ప్రభుత్వంచేత శీఘ్రంగా సంస్కరణలు అమలుజరిపించడానికి ఆందోళనలు అవసరమే. కాని భూమిని దురాక్రమించుకోమని ప్రోత్సహించడం, పంటలను దోచుకోమని పురికొల్పడం ప్రమాదకరమైన విషయం. దీనివల్ల ఎవరి ఆస్తికి రక్షణలేదు. ఈనాడు పెద్దవారి భూములను ఆక్రమించుకోమంటే, రేపు మధ్యతరగతివారిభూములు కూడా దురాక్రమణకు గురికాక తప్పదు. ఈనాడు ఒకరి ఇంటిని దోచుకోమంటే; రేపు దోచుకోమన్నవారి ఇండ్లు కూడా వదలబడవు. ఈనాడు భూస్వామి అన్నవాడిని చంపమంటే, రేపు స్వాములందరికి ఆగతి తప్పదు. చట్టంమీద, శాసనంమీద గౌరవం వుంటేనే ఏదైనా సాధించుకోడానికి వీలవుతుంది; ప్రశాంతంగా మార్పు తెచ్చుకోడానికి సాధ్యపడుతుంది. చట్టధిక్కారపు ప్రవృత్తులు, అరాజకపు ఆలోచనలు రాజకీయపార్టీలకు, రాజకీయవాదులకు తాత్కాలికంగా వుపకరిస్తే వుపకరించవచ్చుకాని; దానివల్లదేశం రక్తపాతంతో, అరాజకంతో దగ్ధమైపోతుంది. అందువల్ల కమ్యూనిస్టులవంటి రాజకీయపార్టీల కుయుక్తులకు లోబడవద్దని పేదప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. భూసమస్య విషయంలో ఆలస్యంలేకుండా శాసనాలను అమలుజరిపి; పేదలలోని అసంతృప్తిని తొలగించవలసిందిగా ప్రభుత్వాలను కోరుతున్నాము. భూమి దురాక్రమణల వంటి అరాజకపు కృత్యాలను నిర్దాక్షిణ్యంగా అణచవలసిందిగా కోరుతున్నాము. పేదలకు సంబంధించిన ఏ సంస్కరణనైనా ప్రచారం కోసమో, 'ఇజం' కోసమో కాకుండా, వారి క్షేమాభివృద్ధితో చిత్తశుద్ధితో చేయవలసిందిగా కూడా కోరుతున్నాము. జయప్రకాష్‌వంటి నాయకులు ఇక ప్రజాసేవారంగంనుండి నిష్క్రమించడం మంచిదేమోనని అభిప్రాయపడుతున్నాము.

ఈవారం విశేషాలు

కేరళ పరిస్థితి

కేరళ పరిస్థితి ఇంకా స్పష్టంకాలేదు. అచ్యుతమీనన్ మంత్రివర్గం రాజీనామా ఇచ్చివేసింది, ప్రెసిడెంట్‌పాలన అమలులోకి వచ్చింది. ప్రకటింపబడిన ప్రకారంగా సెప్టెంబరు 17 తేదీన కేరళలో మధ్యంతర ఎన్నికలు జరుగుతాయా? కొన్నిరోజులపాటైనా వాయిదా పడతాయా? ఓటర్ల లిస్టుల్లో అవకతవకలున్నాయనీ, లిస్టుల తయారీ సక్రమంగా సమగ్రంగా లేదనీ, హడావుడిగా జారీ చేయబడిన కొత్త ఓటర్ల లిస్టుల్ని రద్దు చేయాలనీ ఎ. కె. గోపాలన్‌గారు సుప్రీంకోర్టులోవేసివున్న రిట్‌పై విచారణ ఈరోజు ప్రారంభ మవుతున్నది. ఇదిట్లా వుండగా మరోవైపునుండి మార్క్సిస్టు–సం. సో. పార్టీ ప్రముఖులతో కూడిన వొక డెలిగేషన్ వెళ్లి రాష్ట్రపతిని కల్సుకుని వొక మెమొరాండం సమర్పించి ఎన్నికలను వాయిదా వేయాలని కోరింది. ఎన్నికల వాయిదా కోసంగా మార్క్సిస్టులు మొత్తానికి అన్నివైపులనుండి వుద్యమాన్ని నడుపుతున్నారు.

ఎన్నికలు వాయిదా పడ్డా పడకపోయినా కేరళలో అప్పుడే ఎలక్షన్ వాతావరణం అలుముకుని వున్నది. ఏ పార్టీకూడా ఏకాకిగా నిల్చి పోరాడే స్తోమతలేదు. ఒక్క సంఘటనలకు దోస్తీ చేసుకుంటూ మంతనాలు జరుపుకొంటున్నాయి వివిధ పార్టీలు. రైటిస్టులు, ముస్లింలీగ్ వగైరాలుకల్సి వొక ఫ్రంట్, మార్క్సిస్టులు, ఎస్. ఎస్. పి. లు వగైరాలతో మరొక ఫ్రంట్ ఏర్పడ్డాయి.

రైటిస్టుల మినీఫ్రంట్‌లో వుండిన ఐ. ఎస్. పి. విడిపోతున్నది గాని మార్క్సిస్టుల ఫ్రంట్‌లో కలిసేందుకు అభ్యంతరాలు వున్నాయి-తమ మంత్రుల పై గతంలో నంబూద్రిపాద్ మంత్రివర్గం అవినీతి ఆరోపణల దర్యాప్తు చేసివుంది గావట్టి. ఇందిరమ్మ కాంగ్రెస్ రైటిస్టులతోను, సిండికేట్ కాంగ్రెస్ మార్క్సిస్టులతోను కల్సి బేరసారాలు కుదుర్చుకుని పదవు దక్కించుకో చూస్తున్నాయి. స్వతంత్ర – జనసంఘంకూడా సిండికేట్‌తోబాటు మార్క్సిస్టుల దాటునచేరవచ్చు. చూడండి ఎట్లాంటి పార్టీలు ఎక్కెట్లా కలుస్తున్నాయో. ఏ ఫ్రంట్లో ఏ పార్టీలు వుంటాయో ఇంకా స్పష్టంగా తేలలేదు. నామినేషన్లకు గడవు ఈ ఆగస్టు 24 తేదీ రాబట్టి (ఎన్నికల వాయిదా అనేది లేకుండా వుంటే) ఇంకో పక్షంరోజుల్లోగా ఈ పార్టీల సర్దుబాట్లు వొక కొలిక్కి రావచ్చు.

పద్దెనిమిదో రాష్ట్రం

ఈ దేశంలో ఇంకేమీ పెరగకపోయినా జనాభాతోపాటు రాష్ట్రాల సంఖ్యకూడా పెరిగిపోతున్నది. పదిహేనురాష్ట్రాలసంఖ్య నాగలాండ్, హర్యానాలతో పదిహేడైంది. కేంద్రపాలితంగావుండిన హిమాచలప్రదేశ్

—కొరవ 12 వ పేజీలో

జనవాణి

పామూరు గోడు

గతవారం జమీన్‌రైతులో వంటివాక గ్రామ చెరువు మరమ్మత్తుల విషయమై వ్రాసినదాన్నిగూర్చి చదివిన తర్వాత మా పామూరు గ్రామానికి చెందిన పాతచెరువు గోడు చెప్పకోవడం వుచితంగా వుంటుందనుకొంటున్నాను. ఇంతవరకు మా చెరువుకట్ట రిపేరు పేరుతో ప్రభుత్వానికి ఎన్నిసార్లు ఎంత ఖర్చయి వుంటుందో కాని యీ చెరువుకట్టకు వడ్డగండ్లు అట్లనే వున్నాయి.

మొన్న డిసెంబర్లో దీని రిపేరు ప్రారంభించేందుకై 1 లక్షా నలభైవేలు రూపాయలకు టెండరు పాడినట్లు, వారికి మరొకరు పెట్టుబడి పెట్టే ఒప్పంద ఏర్పాటు జరిగిందని వినికిడిగా వుండింది. అయితే ఆ రాజకీయ నాయకుల్ని నమ్మి అంత డబ్బు పెట్టుబడి పెట్టేందుకు భయపడి విరమించుకోవడంజరిగిందట. అయితే ఇంతకుపూర్వం 20 వేల రూపాయలు ఖర్చుతో జరిగిన పని 1 సెంటిమీటరు వర్షానికే గంగపాలైనట్లుగా ప్రకటించబడింది. కుతంత్రం జరిగిపోయింది. ఈ చెరువుకట్ట గండి పరిస్థితి ఈ నాటికీ అట్లనే వుంది. దాన్నిగూర్చి అనుకున్నవారెవరు కాని, రాజకీయ నాయకులు గాని లేరు.

ముఖ్యమైన రోడ్డురవాణాలకు ఈ చెరువుకట్ట గండి పెద్ద ప్రతిబంధకంగా వుంటున్నది. పామూరునుండి కనిగిరి-బద్వేలు-రోడ్డు ఈ చెరువు కట్టమీదుగా పోతున్నది. ప్రతిసారి గండ్లుపడ్డం, యీ రోడ్డు తెగిపోయి సెలవవ్వడం

—కొరవ 12 వ పేజీలో

మూడు మంచి పనులు—

★ సిండికేట్‌లో తిరుగుబాటు ★★ కేరళ ఎన్నికలు, అచ్యుతమీనన్ రాజీనామా ★★★ ప. బెంగాల్ అసెంబ్లీ రద్దు—ఇక జరూరుగా రద్దుకావలసింది ధావన్ గవర్నరుగిరి!

సమీక్షించే ఈ వారంలో చాల మంచి పనులు జరిగినవి. అందులో ఒకటి సిండికేట్‌లో తిరుగుబాటు.

ఉమ్మడి ప్రమాదాన్ని 'జమీన్ హైన్' సూచించినట్లుగా ఎదుర్కోడానికి బ్రహ్మాండమైన యత్నం లేక మ జ్జం చేయడంలో పోనంతేమ. లోగడ ఫాసిస్టులను, హిట్లర్ మూకను దీకొనడానికి రూజ్‌వెల్ట్, చర్చిల్, స్టాలిన్ ఏకమైనారు. అట్లే ఎప్పటికప్పుడు ఉమ్మడి ఆపదలను ఎదుర్కోడానికి అనేక శక్తులు కలుస్తూనేవున్నవి, కలియపోతవి. ఐతే అట్టి కలిసాగటువు ప్రయత్నాలలో

వారం వార్తలు

నిన్ను నీవే మరచిపోతావా, నీ కార్యక్రమాన్ని సైతం విస్మరించెదవా?

అంతేగాక నీవు ఎవరితో కలుస్తున్నావో, వారివరకు నీ ఎదిరితో కలిసి నీవారిని క్రిందుమీదుచేసే పన్నాగం పన్నినారు. ఇక ఈ కలయికలకు, విడిపోకలకు అది ఎక్కడ, అంత మెక్కడ? ఇటువంటి పరిస్థితిలో నీ మూలాధారాన్ని నీవు పోగొట్టుకుని ఇతరులందు లీనమైపోతే నీకు రేపు దిక్కెవరు? నీ పరువు, నీ బ్రతుకు ఏమైపోతవి?

అవల నీ ఎదిరి ఒక విధంగా దేశాన్ని నష్టపరిస్తే, నీ వింకో విధంగా నష్ట పరుస్తావా? ఇందుకేనా మనం చీలింది?

అదీ సిండికేట్ తిరుగు బాటుదారుల ఆవేదన. అది మాకు అర్థమవుతున్నది.

ఇండికేట్‌లోనూ ఇటువంటి తిరుగుబాటును అపేక్షిస్తున్నాము. ఈ లోగా జాతీయమైన వామపక్షాలు ఒక ఉమ్మడి కార్యక్రమంలో ఏకమై సంఘటిస్తే, ఇవి అది కలిసి ఒక సంపూర్ణమైన, స్వచ్ఛమైన జాతీయ సామ్యవాద శక్తిగా పరిణమిస్తే— దీనిని ఎదిరించేది జాతీయ సామ్యవాద శక్తిగా రూపొందితే — సింహాళంలోవలె మనకూతెలిసినట్లుగా రెండుకాలరాజకీయ బృందాలేర్పడిపుంటవి. బ్రిటిష్‌సీమ తరహా స్థావరానికి ఇటువంటి పరిణామమే ముఖ్యహేతువుగదా?

ఇండికేట్‌లోని అరోరా—చంద్రశేఖర్—మోహన్‌ధారియాప్రభృతులకంటేఅధికతరమైన ధోరణను, నిజాయితీని, నిశ్చలతను ప్రదర్శించింది, చీలికకుపూర్వం కాంగ్రెస్ మహాసంస్థ విమూలసూత్రాలపై కార్యక్రమాన్ని నిర్ధారించిందో ఆ మూలసూత్రాలను చెక్కుచెదరకుండా కాపాడిన సిండికేట్‌ధీరులు వంద్యులు.


* * *

సమీక్షించే ఈ సమయంలో జరిగిన రెండవ మంచిపని కేరళలో ఎన్నికల కాలం నిర్ణయింకావడం, అచ్యుతమీనన్ మంత్రివర్గం రాజీనామాచేయడం. కేరళ గవర్నర్, ఎలెక్షన్‌కమిషనర్–ఉభయులు స్వంత వివేచనాశక్తిని సద్వినియోగంచేసి పనిచేశారు.

ఇక అక్కడ జరగవలసినపని కమ్యూనిస్టులకు—మార్క్సిస్టులకు అనగా కమ్యూనిస్టుల పొత్తుకూ మార్క్సిస్టుల పొత్తుకూ ప్రత్యక్షపోరాటం జరిపించడానికి అందరూ తోడ్పడవలెను. అవిధంగా చేయకపోతే ఇతరపార్టీలకు లాభంలేదుసరిగదా, కేరళ గెబ్బతినిపోతుంది.

రెండు కాంగ్రెస్‌పార్టీలు, కేరళకాంగ్రెసుతోసహా బుద్ధిపూర్వకంగా, సాహసించి,

—కొరవ 10 వ పేజీలో



16 వ శతాబ్దంలో ఢిల్లీకోట కట్టుటకుముందు ఆప్రదేశంలో అనేక మహానగరాలు వెలసిల్లినట్లు, ప్రస్తుతం పురానాటిలా త్రవ్వకాలలో లభించిన సాక్ష్యాధారాలు చాటుతున్నాయి. ఢిల్లీప్రాంతంలో ప్రప్రథమంగా నిర్మించబడిన మహానగరం మౌర్యులకాలంనాటిదట. ఈ త్రవ్వకాలలో బయల్పడిన చీనాదేశపు పింగాణిసామానులలో-పైచిత్రంలోని పాత్ర ఒకటి. దీని అడుగున క్రీ. శ. 1465 నుండి 1487 వరకు చైనాను పాలించిన మింగ్ వంశానికి చెందిన చెంగ్‌హ్వా కాలంలో తయారుచేయబడినట్లు వ్రాయబడి వున్నదట.

లోకవృత్తం

లోక్ సంచారి

ఇజ్రాయిల్, వీత్‌నాం, కొరియా, కాష్మీర్

ఈకాలంలో మార్పుకు కారకు లెవరు? కృతనిశ్చయులైనవారు!

కాలమహిమ! పిడుగులు, అర్ధాలు ఒకటవుతాయా? ఐతే ఈకాలంలో మార్పుకు కారకులెవరు? కృతనిశ్చయులైనవారు.

ఇజ్రాయిల్ నాశనమైనతర్వాత సుఖనిద్ర పోవలెనని నాజర్ సంకల్పించారు. ఆ సంకల్పాన్ని దాటింపు వేయించారు లోకంలో! అంతట ఆత్మరక్షణార్థం ఇజ్రాయిల్ తెగబడి పోరింది. దాని పరిణామం జగద్విదితం.

అంతట సమాధానానికి మార్గాలు వెతికినారు. ఎవరు? అరబ్బులుకారు. ఇజ్రాయిల్ నాయకులు. ఎన్నోవిధాల శాంతి సంప్రదింపులకు రమ్మని అరబ్బులను యూదులు ఆహ్వానించారు. ఫలితం రాలేదు.

ఆ తర్వాత రష్యా, ఆయుధాలిస్తూనే, అరబ్బులను—పాలస్తీనా గెరిల్లాలను దగ్గర తీసి ఇజ్రాయిల్‌తో సమాధానం పడటం మంచిదని హితబోధచేసింది. వినలేదు.

ఇప్పుడాఖరుకు అమెరికా గావించిన సమాధాన పథకాన్ని రష్యా అంగీకరించినా, అరబ్బు లామోదించినా, ఇజ్రాయిల్ హర్షించకుండా, తిప్పలుపెట్టింది. తన రక్షణకు గ్యారంటీలు అమెరికావద్ద పొందినపిమ్మటనే అరాజ్యం తన సమ్మతిని తెలియచేసింది.

ఇజ్రాయిల్ సమ్మతి వస్తుందో, రాదో నని రష్యా, అరబ్ దేశాలు, అమెరికాఅంతా ఆవేదనపడినారు. కడకు ఇజ్రాయిల్ వారిని "కనికరించింది"!

దీనిగుణపాఠం? మారకలంతో ఒక చిన్న రాజ్యాన్ని నిర్మూలం చేయబూనడం దుస్సాహసం. ఒక పెద్దరాజ్యపు సాయంతో ఒకచిన్న రాజ్యాన్ని హతమార్చ బూనడం విపరీతమైనచర్య.

ఇజ్రాయిల్ నిర్మాణాన్ని మేము సమ

—కొరవ 9 వ పేజీలో

ప్రత్తి పండించే వ్యవసాయదారులకు హెచ్చరిక!



మెటాసిస్టాక్స్ మీ పంటను సారాన్ని పీల్చే పురుగుల నుండి కాపాడుకోడానికి స్ప్రే చేయండి.

ఫాలిడాల్ పొడి కాండం తినే నమిలే అన్ని చీడ పురుగులను గొప్పగా నివారిస్తుంది.

ప్రత్యేకంగా తయారైన

మెటాసిడ్ కాంబి (పొడి లేక ద్రవము) ప్రత్తికాయ పురుగులపై వాడండి—

ఎప్పుడునూ మెటాసిస్టాక్స్, ఫాలిడాల్ పొడి, మెటాసిడ్ కాంబి లను వాటి ప్రతి ప్యాక్‌తోవున్న కరపత్రాన్ని చదివి అట్లే వాడండి. చీడలవలన ప్రత్తి పంటకు వచ్చే నష్టాన్ని పూర్తిగా ఆపండి. ఇందుకుగాను తప్పక వాడండి.

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారకమందులు

4/152 (760)

మెట్టలో రెండు పంటలు



రసాయనిక ఎరువులతో బిరవ మందికావు ఇస్తుంది. బిరవతోబాటు వర్షతిగా ఎరువు వేయడం ప్రైవిత్రంలో చూడవచ్చు.

శ్రీ కె. విశ్వనాథమూర్తి
శిక్షావ్యవసాయశాఖాధికారి
(అయిల్‌సీడ్స్)

నెల్లూరు జిల్లాలో దాదాపు 10 లక్షల ఎకరాల మెట్టభూమి వున్నది. ఈ మెట్ట భూముల్లో వర్షాధారంగా జొన్న, సజ్జ, వేరుశనగ మొదలుగాగల పంటలు పండించుచున్నారు. అయితే విచిత్రమేమనగా అనాదిగా ఈ జిల్లాలో సంవత్సరానికి ఒకేఒక పంట మెట్టభూముల్లో పండించుకొంటున్నారు. కాని సులభంగా, సునాయాసంగా, రెండు పంటలు దిగ్విజయంగా ఏలాంటి అలుపు సొలుపు లేకుండా మెట్టభూముల్లో వర్షాకాలంలో కురిసే వర్షాన్ని వుపయోగించుకొని రెండు పంటలు పండించవచ్చును.

ఈ జిల్లా కావూరు కాలాకాలంలో కురిసే వర్షం ఇతర కాలాలకంటే చాలా తక్కువ. అటువంటి వర్షాభావానికి అలవాటైన కావూరు కాలాలో 1969-70 సంవత్సరంలో నెల్లూరు అయిల్‌సీడ్స్ ఎక్స్‌టెన్షన్ అసిస్టెంటు కృషివల్ల మెట్టభూముల్లో వర్షాధారంగా రెండుపంటలు పండించబడినవి. ఈ పంటలు పండించుటకు అటు రైతుకాని, ఇటు రైతుమిత్రులైన పశువులుకాని శ్రమించాల్సిన అవసరం చాలా తక్కువ.

సాధారణంగా కావూరు, వెంకటగిరి, గూడూరు, ఆత్మకూరు, ఉదయగిరి కాలాకాలంలో జూలై, ఆగస్టు నుండి వర్షం పడటం ప్రారంభం అవుతుంది. ఈవర్షాలు నవంబరు, డిసెంబరువరకూ, లేకపోతే నవంబరు నెల్లోకురిసే వర్షాలను ఆధారం చేసుకొని భూమిని ఒకటికి రెండుమార్లు దున్ని అచనుమాయకొని సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో సైరుజొన్న, పొగాకు, వుల, వరిగ వగైరా పంటలు వేస్తారు. ఈ పంటలు తెలుగు సంవత్సరాది (ఉగాది) పండగకు పూర్వమే కోతకువచ్చేస్తాయి. పైన వివరించిన సస్యవిధానం అనాదిగా ఈ జిల్లాలో మెట్టభూముల్లో అనుసరిస్తున్నారు. దీన్నుండి మనం గ్రహించినది ఏమనగా సంవత్సరంలో ఒకేఒక పంటను మెట్టభూములుకల రైతులు వర్షాధారంగా పండించుకొంటున్నారు. ఇందువలన సంవత్సరంలో కొన్ని నెలలు మాత్రమే రైతులు వారిసాధన సంపత్తిని, శక్తిసామర్థ్యాలను, అర్థిక వనరులను సద్వినియోగపరుచుకొంటున్నారు. మిగతా విలువైనకాలం వృథాగా నిరుపయోగమవుతున్నది. అలాకాకుండా మెట్టభూముల్లో వర్షాధారంగా, సంవత్సరంలో రెండుపంటలు పండించుకొనుటకు ఈక్రింద తనుపరచిన సేద్య పు విధానం పాటించవలసినదిగా రైతులను కోరుతున్నాను.

జూలై ఆగస్టు నెల్లో కురిసే వర్షాలను ఆధారంచేసుకొని సాధారణంగా కావూరు, ఆత్మకూరు, వెంకటగిరి, గూడూరు కాలాలాల్లో వేరుశనగ వేస్తారు. మామూలుగా ఆలస్యంగా వేరుశనగ వేస్తారు. అనాదిగా పండించబడుచున్న ఆలస్యంగా వేరుశనగ వానాకాలపు ప్రారంభం వంగడంగా రెండు విత్తనాలు మూడువిత్తనాల కాయంతో, క్రమ వ్యవసాయం సమయంలో కాయలన్ని సక్రమంగా పూర్తి వంతుకు వచ్చేవరకూ కుదురుస్తూ వుంటాయి. జూలై, ఆగస్టు నెల్లో కురిసే వర్షాలను ఆధారం చేసుకొని తొమ్మిది ఒకటికి రెండుమార్లు దున్ని అచనుమాయకొని సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో సైరుజొన్న, పొగాకు, వుల, వరిగ వగైరా పంటలు వేస్తారు. ఈ పంటలు తెలుగు సంవత్సరాది (ఉగాది) పండగకు పూర్వమే కోతకువచ్చేస్తాయి. పైన వివరించిన సస్యవిధానం అనాదిగా ఈ జిల్లాలో మెట్టభూముల్లో అనుసరిస్తున్నారు. దీన్నుండి మనం గ్రహించినది ఏమనగా సంవత్సరంలో ఒకేఒక పంటను మెట్టభూములుకల రైతులు వర్షాధారంగా పండించుకొంటున్నారు. ఇందువలన సంవత్సరంలో కొన్ని నెలలు మాత్రమే రైతులు వారిసాధన సంపత్తిని, శక్తిసామర్థ్యాలను, అర్థిక వనరులను సద్వినియోగపరుచుకొంటున్నారు. మిగతా విలువైనకాలం వృథాగా నిరుపయోగమవుతున్నది. అలాకాకుండా మెట్టభూముల్లో వర్షాధారంగా, సంవత్సరంలో రెండుపంటలు పండించుకొనుటకు ఈక్రింద తనుపరచిన సేద్య పు విధానం పాటించవలసినదిగా రైతులను కోరుతున్నాను.

జూలై ఆగస్టు నెల్లో కురిసే వర్షాలను ఆధారంచేసుకొని సాధారణంగా రావూరు, ఆత్మకూరు, వెంకటగిరి, గూడూరు కాలాలాల్లో వేరుశనగ వేస్తారు. మామూలుగా ఆలస్యంగా వేరుశనగ వేస్తారు. అనాదిగా పండించబడుచున్న ఆలస్యంగా వానాకాలపు ప్రారంభం వంగడంగా రెండు విత్తనాలు మూడువిత్తనాల కాయంతో, క్రమ వ్యవసాయం సమయంలో కాయలన్ని సక్రమంగా పూర్తి వంతుకు వచ్చేవరకూ కుదురుస్తూ వుంటాయి. జూలై,



పొట్లపూడి హరిజనుల ఇండ్లస్థలాలకు విలువైన మాగాణి కొనిపెట్టి పద్నాలు గేండ్లయింది-ఈనాటికీ అందులో ఇళ్లూ లేదు వాకిళ్లూలేదు; సోషల్ వెల్ఫేర్ శాఖ పట్టించుకోదు!

పొట్లపూడి స్థలాలు

ఈ వూర్లో హరిజనుల ఇండ్లస్థలాలకని పది పద్నాలుగేళ్ళనాడు ప్రభుత్వం ఖరీదైన మాగాణిభూమి కొనియిచ్చింది. అప్పుడే ఏ యాభై అరవైవేల రూపాయలు అయి వుంటుంది. అప్పుడు హరిజనవాడలో ఇండ్లులేనివారి పేర్లు తీసుకొని, వారికి సరిపొయ్యేట్లు స్థలాలు సమకూర్చింది. కాని ఆ నాటినుంచి ఈ నాటివరకు అది మాగాణిగానే వుంది; అది హరిజనులకు స్వాధీనం చేయబడటం, వారు దాన్ని లెవల్ చేసి కొని ఇండ్లు వేసుకోవడం జరగలేదు. కాగితాలమీద స్వాధీనం చేయబడినట్లయినా వుందో ఏమో తెలియదుకాని; అది ఆనాడు ఈనాడు అట్లనేవుంది. ఇండ్లులేని పేద హరిజనులకు వసతి కల్పించాలనే ప్రభుత్వ సత్సంకల్పమూ వమ్మయింది; దానిమీద వెచ్చించిన వేలాది ధనమూ వంతగైంది.

పొట్లపూడి హరిజనుల కిచ్చినట్లే, చింతోపు వగైరా అనేక గ్రామములలోకూడా స్థలాలు ఇవ్వబడినవి. వాళ్ళంతా ఇళ్లూ వాకిళ్ళు వేసుకొని, చెట్టుచేమ పెంచుకొని హాయిగా వున్నారు. చింతోపు హరిజనులు ఇండ్లచుట్టూ వేసుకున్న టెంకాయచెట్లు కాపుకుకూడా వచ్చాయి. దాన్నిబట్టే ఆ స్థలాలు ఎంతకాలంక్రితం ఇవ్వబడినవో తెలుస్తుంది. పొట్లపూడి హరిజనుల దరిద్రమేమో, అట్లనేవుంది. ఆ భూమి ఇన్ని సంవత్సరాలనుండి సాగుచేసి వుండినా, హరిజనులు లెవల్ చేసుకోడానికి సరిపొయ్యే ఫలితం వచ్చివుండేది. తప్పు కేవలం సోషల్ వెల్ఫేర్‌శాఖదో, లేక ప్రభుత్వాధికార్లదో అని నిందించలేము; ఆ హరిజనుల్లో



జుచ్చిసమితి ఉపాధ్యక్షుడు
శ్రీ పోలంరెడ్డి చెంచు
రామరెడ్డి

శ్రద్ధ పట్టువల వుంటే ఈపాటికెప్పుడో పని అయిపోయివుండేది. వంపకంలో ఏవో పేచీలున్నట్లున్నాయి. వెల్ఫేర్‌శాఖ ఇప్పటికైనా శ్రద్ధవహించి, పాతపైళ్ళు బయటకుతీసి, ఎవరెవరికి వాళ్ళకు పంచి, ఆ బొట్లలో ఇండ్లు వేసుకునేవరకు నిద్ర పోకుండా దర్యాప్తుచేసుకోవడం అవసరం. ప్రభుత్వ సత్సంకల్పము, ప్రజల ధనము ఈ విధంగా వృథాకావడం మాత్రం సహించలేము.

విద్యానగర్ వీడ్కోలు

విద్యానగర్ కళాశాల ప్రారంభ ప్రిన్సిపాలుగా ఐదేళ్లపాటు పనిచేసి, యూనివర్సిటీలో దానికొక గుర్తింపును సంపాదించిన డాక్టరు జె. వి. విలియమ్స్ వుద్యోగ విరమణ సందర్భంలో అధ్యాపకులు, విద్యార్థులు హృదయపూర్వకమైన వీడ్కోలు సన్మానం జరిపారు. యూనివర్సిటీ రీడ్యాయగాను, విద్యారంగంలో వివిధ స్థానాలలో పనిచేసిన ప్రజ్ఞావంతుడుగా పేరుపొందిన విద్యానగర్ కళాశాల కొత్త ప్రిన్సిపాల్‌గా వచ్చిన శ్రీ వై. విశ్వనాథంగారికి ఈ సందర్భంలోనే స్వాగతం ఇవ్వబడింది.

ఈ సభకు పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి గారు అధ్యక్షత వహించారు. అధ్యాపకుల పక్షంగా శ్రీ వై. వాసుదేవరావు సభ్యులకు స్వాగతం చెప్పారు. బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ - ఐదు సంవత్సరాలు మా కష్టాలలో భాగస్వామిగావుండి, మంచి కళాశాల ఇక్కడ వుండాలన్న మా భావనకు రూపకల్పన చేయడంలో అహోరాత్రులు నిర్విరామంగా కృషిచేసిన శ్రీ విలియమ్స్‌ను మరచిపోలేము; వారికి హార్దికంగా వీడ్కోలిస్తున్నాము-అన్నారు. వుద్యోగ విరమణ చేసినా విలియమ్స్‌కు ఈ సంస్థలలో ఎప్పుడూ స్థానముంటుంది అన్నారు శ్రీ బాలకృష్ణారెడ్డి. విశ్వనాథంగారు ప్రిన్సిపాల్‌గా రావడం కళాశాల అదృష్ట మన్నారు. శ్రీ జనార్దనరెడ్డి వుపన్యసిస్తూ-మొదటి ప్రిన్సిపాల్‌గా విలియమ్స్‌గారి పేరు, సేవలు శాశ్వతంగా నిలువగల వన్నారు. "విలియమ్స్ వుద్యోగ విరమణ చేసినా, వారికెప్పుడూ మా సంస్థలు స్వాగతం పలుకుతాం. వారి సలహాలు మా సంస్థల కెప్పుడూ వుంతగలవని ఆశిస్తాను. ఇంతకాలం మాతోకలసి కళాశాల ఔన్నత్యానికి నిర్విరామంగా కృషిచేసి వుద్యోగ విరమణచేస్తున్న శ్రీ విలియమ్స్‌కు మా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం" అన్నారు శ్రీ జనార్దనరెడ్డి. క్రొత్తప్రిన్సిపాల్ శ్రీ విశ్వనాథంను పరిచయంచేస్తూ, శ్రీ జనార్దనరెడ్డి - అనేక పదవులను సమర్థవంతంగా నిర్వహించి, విద్యారంగంలో విశేషమైన అనుభవాన్ని సంపాదించిన బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ విశ్వనాథం ప్రిన్సిపాల్ కావడం అదృష్టం. వారి అధ్యర్యంలో విద్యానగర్ కళాశాల మహోన్నత స్థితికి పోగలదని నా విశ్వాసం- అన్నారు. కళాశాలఅధ్యాపకులు-శ్రీయుతులు వై. కృష్ణమూర్తి, బి. సుబ్రహ్మణ్యం, వి. ఇ. పురుషోత్తమరావు, డి. కోటీశ్వరబోస్, వై. వాసుదేవరావు, డి. బాలకృష్ణారెడ్డి, భరద్వాజ, ఆనందరత్నం ప్రభృతులు; వాకాడు సంస్థల అజ్ఞాత చైతన్యసేవాశక్తి శ్రీ పద్మనాభరెడ్డిగారలు విలియమ్స్‌ను గూర్చి మాట్లాడారు.

శ్రీ విలియమ్స్, వీడ్కోలుకు చక్కని సమాధానం చెప్పారు. "దేనికీ పనికిరాని ఈ నిర్జనప్రదేశంలో కళాశాలను నేను నిర్వహించగలనా అనే సందేహం మొదట కలిగింది. కాని వ్యవస్థాపకుల అండదండలతో, అధ్యాపకుల సేవ శ్రమలతో దీని అభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషి చేయగలిగాను. ఈ సంస్థలను నేనెప్పుడూ మరచిపోలేను. విద్యాసేవకు నాకు ఇలాంటి సదవకాశం కల్గించిన నిర్వాహకులకు, అధ్యాపక బృందానికి నా కృతజ్ఞత" అన్నారు శ్రీ విలియమ్స్.

కొత్త ప్రిన్సిపాల్ శ్రీ విశ్వనాథం మాట్లాడుతూ కళాశాలను ఇంకా వున్నత స్థితికి తీసుకరావడంలో అహరహం కృషి చేయగలనని చెప్తూ, అందరి సహకారాన్ని అభ్యర్థించారు. "మనం కలసి పనిచేస్తే అది పెద్దవిషయం కాదు. సాధ్యమయితే నా పదవీకాలంలోనే ఈ విద్యాసంస్థలన్నీ ఒక చిన్న విశ్వవిద్యాలయంగా రూపొందడానికి శక్తివంచన లేకుండా కృషిచేద్దాం" అన్నారు శ్రీ విశ్వనాథం.

శ్రీ ఎం. వి. పురుషోత్తంగారి ధన్యవాదాలతో వీడ్కోలు స్వాగతసభ పరిసమాప్తమైంది. అధ్యాపక బృందం డాక్టరు విలియమ్స్‌కు ఒక రిస్టువాచ్‌ని ప్రెజెంట్ చేసింది. తర్వాత విందు జరిగింది.

విద్యార్థులు 28 తేదీ విలియమ్స్‌కు వీడ్కోలు సన్మానం జరిపారు. —జ. వి.

—కొరవ 11 వ పేజీలో

మళ్లీ సిలోను యాత్ర


మా ట్రావెల్సు సర్వీస్ అధ్వర్యంలో జులైలో మొదటి సిలోను యాత్ర చాలీగా జయప్రదంగా ముగిసింది. మళ్లీ ఆగస్టు 19 న వుంది. మళ్ళీ 3 నెల్లతర్వాత అక్టోబరులోను, ఫిబ్రవరిలోను, వుంటుంది. 10 రోజుల ట్రిప్పు, సైటుసీయింగ్‌తో కల్పి పాస్ పోర్టు వగైరా అన్నిఖర్చులుకల్పి మొత్తం రూ 500 లు. రూ. 50 లు. అడ్వాన్సుపంపి సీటు రిజర్వు చేసుకోండి

సింగపూర్ యాత్ర

సింగపూర్, బాంకాంక్, మలేషియా, కౌలాలంపూర్ వగైరా ఆసియా ప్రధానసగరాల యాత్ర 15 రోజులు. మొత్తం విమాన యాత్ర. ఖర్చులంతాకల్పి రూ 3200 లు.

భారత్ త్రీ వే ట్రావెల్స్,

10/134 సంతపేట, నెల్లూరు-1. | 61-బి, ఉస్మాన్‌రోడ్డు, మద్రాసు-17.



★ మన పాఠ్యగ్రంథాలు-జరగవల్సిన కృషి
★ జనరల్ బుక్స్-తెలుగు నగరాల్లో మార్కెట్
★ అపీ-యిపీ

ఈ వారం బి. వ. ఛైర్మన్ ఎలక్షన్ గూర్చి వ్రాస్తేతప్ప ఇంక దేన్ని గూర్చి వ్రాసినా చదివేట్లులేరు పాఠకులు. ఈ బి. వ. ఛే. ఎలక్షన్ అనేది వొక థర్డ్ గేమ్‌గా తయారైంది. పెద్యవల్సిన వాళ్లంతా నామినేషన్లు వేసి వుపహరించుకోబోతున్నారు. రేపు 10 తేదినాటికి విత్‌డ్రా చేసుకోవల్సిన వాళ్ళంతా పలపల మని విత్‌డ్రాచేసుకోబోతారు. ఈ నాలుగు రోజులూ వాళ్లపేర్లు నలుగురు నోళ్ళలో నానతాయి. అంతకుమించి ఇంకేమీ వుండదు, అంతే. ఒకవాయిపతే కొత్త వ్యక్తి ఛేర్మన్‌గా ఎన్నుకోబడవచ్చుననే తోస్తున్నది. ఈ విషయాలనుగూర్చి ఈ శీర్షికలో అప్టేచర్చించుకోవడం నియమ విరుద్ధంకాబట్టి యింతటితో వదలు కొంటాను. వేరేవిషయాలను ప్రస్తావించుకొందాం.

అమెరికాలో గణిత శాస్త్రాచార్యులుగా పనిచేస్తున్న నెల్లూరీయుడు శ్రీ కొండగుంట సుందరేశం అనే ఆయన మొన్న నెల్లూరొచ్చి వారంరోజులుండివెళ్ళారు. ఆయనతో లోకలిప్టుకు కాసేపు ఇంటర్వ్యూ దొరికింది. పలువిషయాలపై చర్చ కొనసాగినా ముఖ్యంగా విద్యావిషయాలను గూర్చి కాసేపు ముచ్చటించుకోవడం జరిగింది. మన కాలేజీల్లో హైస్కూళ్లలో బోధనా విధానం, పాఠ్యగ్రంథాలు వీటిమీదకు చర్చ వెళ్ళింది. బహుశా మరేదేశంలోనూ ఇంత దౌర్భాగ్యమైనస్థితి వుండదేమో. 'రిఫార్మ్ స్టూడెంట్స్' అనేదానికంటె ముందు 'రిఫార్మ్ టీచర్స్' అనాల్సివుందేమో ననిపిస్తున్నది. విద్యావిధానం సరిఅయిన పంథాలో ఎదగడానికి అడ్డుపడుతున్నదీ, నిజమైన మార్పులకు విముఖత చూపుతున్నదీ ప్రధానంగా టీచర్లేనేమో-అన్నారు ఆయన.

ఎప్పటివో పాత చింతకాయపచ్చడి టెక్స్టుబుక్కులుతప్ప- వివిధ శాఖల్లో విజ్ఞానం ఎంతగానో పెరిగిపోతున్నా మన దేశానికి టెక్స్టుబుక్కుల్లోకి యివి వచ్చేసరికి శతాబ్దాలు పడుతున్నది. ఇప్పుడు తెలుగులో విద్యాబోధన అనేసరికి సరిఅయిన పాఠ్యగ్రంథాలు లేవనేమాట సర్వత్రా వినబడుతున్నది. ఎవరో తెలుగు అకాడమీవాళ్ళు అచ్చువేసే పాఠ్యగ్రంథాలే ఎందుకు శరణ్యంకావాలో అర్థంకావడంలేదు. ఇంత మంది చెప్పరట్లన్నారు, ఇన్ని కాలేజీ లున్నాయి, ఇంతమంది విద్యార్థులు చేస్తున్నారు. కనీసం కొన్ని సబ్జక్టుల్లోనైనా పేరుపడివున్న సీనియర్లుబట్టి రెండుమూడు కాలేజీలవారుకల్పి అనుభవంవున్న లెక్చరర్లచేత టెక్స్టుబుక్కులు ఎందుకు వ్రాయించి ముద్రించుకోకూడదు? దానిని ఆధారం చేసుకుని ఎందుకు బోధన కొనసాగించుకోకూడదు? ప్రతిదానికీ మన దిక్కుమాలిన ప్రభుత్వాలమీదపడి కొట్టుకోకపోతే చిన్న పరిధిలోనైనా, కనీసం వొకటి రెండు సబ్జక్టుల్లోనైనా ఈ విధమైన కృషి ఎందుకు జరగకూడదు? తెలుగు అకాడమీవాళ్ళకంటే ఈ దేశంలో మంచి పాఠ్యగ్రంథాలు వ్రాసే యోగ్యత దక్షత వున్నవారు వున్నారని ఋజువుచేయరాదా? వీలులేదా?

ఈ దోరణిలో చర్చ కొనసాగుతుంటే నాకో వుదాహరణ వినపడింది. జూనియర్ ఇంటర్మీడియట్‌వారికి చరిత్రకు సంబంధించి వొకామెచేత టెక్స్టుబుక్కు వ్రాయించారు. అదే ఇప్పుడు మన పిల్లకాయలు చదువుతున్నారు. చాలా దౌర్భాగ్యంగా వుండని చరిత్రతెల్సిన చాలామంది చెప్పుకొస్తున్నారు. ఇంతకంటేముందు ఇదే తెలుగు అకాడమీవారు ఆచార్య నేలటూరి వెంకటరమణయ్యగారిచేత యిలాంటి పుస్తకం వ్రాయించి, భాషా విషయమైన పట్టింపు వొచ్చి ఆపుస్తకంమానేసి తిరిగి ఇచ్చేశారట. మళ్లీ వేరేగా వొకామెచేత వ్రాయించి అచ్చొత్తించి పిల్లకాయలమీదకు వదిలారు. చరిత్రలో అపారపాండిత్యమున్న నేలటూరు వారువ్రాసినపుస్తకం అముద్రితంగానేఎందు

—కొరవ 11 వ పేజీలో

సింగరాయకొండ గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

ఒంగోలుజిల్లా, కందుకూరుతాలూకా, సింగరాయకొండ గ్రామపంచాయతీ ఆఫీసుకు 1970-71 సంవత్సరమునకు లిస్టు దాఖలా యీ క్రింద వివరించిన సామానులు సప్లయిచేయుటకుగాను 17-8-1970 తేదీన సోమవారం సాయంత్రము 3 గంటలవరకు యీ క్రింద సంతకముచేసిన వారిచేగాని వారిచే అధికారము పొందినవారిచేగాని సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున సదరు టెండర్లు తెరువబడును. ధరావతు చెల్లించని టెండర్లు నిరాకరించబడును. యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వివరములు	చెల్లించవలసిన ధరావతు మొత్తం
1.	లిస్టుదాఖలా 40 Volts ఎలక్ట్రికల్ బల్బులు; మర్క్యూరిట్యూబ్ లైట్లు వగైరా సామానులు.	రు. 50-00 లు.
2.	లిస్టు దాఖలా స్టేషనరీ సామానులు	రు. 25-00 లు.
3.	లిస్టు దాఖలా గ్నాడేజ్ యూనిఫారంలు 10 (పది) మరియు రెండు చేతులుగల కుషన్‌కుర్చీలు 2 (రెండు)	రు. 25-00 లు.

సింగరాయకొండ,
4-8-70 తేది

-ఏ. యస్. ఆర్. కృష్ణమూర్తి.
కార్యనిర్వహణాధికారి.

నెల్లూరు వార్తలు
విలేకరుడు

శ్రీకాకుళం నక్సలైట్ అరెస్టు

నెల్లూరు స్టేట్ బ్యాంకులో పనిచేస్తున్న ఎమ్మనూరు రాజేశ్వరి ఉరఫ్ రాజమ్మ ఇంట్లో నివసిస్తుండిన శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లి తాలూకా ఒబేపల్లిపేటవాని, డాక్టరు అయిన మద్యాల గోవిందరావును కర్నూలు నక్సలైట్ స్క్వాడ్ ఇన్‌స్పెక్టరు వి. నరసింహారెడ్డి, నెల్లూరు టవున్ ఇన్‌స్పెక్టరు ఓ. జయరాంగారలు మొన్న 3 తేది రాత్రి 2 గంటలకు అరెస్టుచేశారు.

తొలుత పోలీసువెళ్ళి రాజమ్మ ఇంటి తలుపుతట్టగా ఇంట్లో ఎవరూలేరని చెప్పిందట. ఇల్లు సోదాచెయ్యగా లోపల గోవిందరావు పడుకునివుండగా తట్టిలేపి పేరు అడిగితే ముందు రామయ్యఅని, రాజేశ్వరి తన స్నేహితురాలని చెప్పాడట. పోలీసు కొంత కటువుగా ప్రశ్నించగిన తర్వాత పరిస్థితి అర్థంచేసుకుని గోవిందరావు తన నిజపంగతులుచెప్పి ఫుల్‌సూటు వేసుకుని పోలీసులకు బందీ అయ్యాడు. మరురోజు మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపర్చి శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం కోర్టుకు తీసుకపోయినారు శ్రీకాకుళంజిల్లాకు సంబంధించిన కొన్ని నక్సలైట్ కేసుల్లో గోవిందరావు ప్రముఖపాత్ర నిర్వహించిన వాడట.

గతవారం నల్లమల అడవుల్లో దాశరధి (ఈ రాజమ్మ రెండవభర్త), ఉదల వెంకయ్యలను కర్నూలు పోలీసు అరెస్టు చేసినప్పుడు ఆ బృందంలోనుండి ఈ గోవిందరావు నెల్లూరుకు తప్పించుకుని వచ్చాడట.

నెల్లూరు కోర్టులోవున్న స్వల్పకాలంలోనే కొంత గొడవచేశాడు. మావో జిందాబాద్ అంటూ నినాదాలిచ్చాడు. నెల్లూరు జిల్లాలో రెండు మర్డరుకేసులకే ఎంతో ఆలజడిచెంది, పోలీసు ఎంతోడబ్బు ఖర్చు చేస్తున్నారని, ఉద్యోగాలులేక, వనులు దొరక్క ఎందరో నిరుద్యోగులు, పేదలు అలమటించి పోతున్నారని, తమకు విధించబోయే శిక్షలు తెల్సికూడా తాము ఈ ఉద్యమం నడుపుతున్నామని, ఇందులో కొందరు ఆహుతైనా పర్వాలేదని కోర్టు ఆవరణంలోనే లఘుప్రసంగం చేసాడట.

పోలీసులతో అంతకూ నోరుతెరవకుండాని చెబుతుండినారట!

స్టేట్ బ్యాంకు గుమాస్తా రాజమ్మ అరెస్టు

స్టేట్ బ్యాంకు గుమాస్తా రాజేశ్వరి (రాజమ్మ, గతవారం నల్లమల అడవుల్లో అరెస్టయిన నెల్లూరు నక్సలైట్ దాశరధి రెండవభార్య) తరచుగా నక్సలైట్ కార్యకర్తలకు రహస్య ఆశ్రయంకల్పిస్తూ, వాళ్ల కుట్రల్లో పరోక్షంగా పాల్గొంటున్నదనే ఆరోపణపై నెల్లూరు పోలీసు పి.డి. యాక్టు క్రింద 4 తేది సాయంత్రం అరెస్టుచేసి 5 తేది రాజమండ్రి జైలుకు పంపించారు.

శ్రీమతి రాజమ్మది గుంటూరుజిల్లా. రెండు మూడేళ్లనుండి నెల్లూరు స్టేట్ బ్యాంకులో గుమాస్తాగా పనిచేస్తున్నది. చిత్రలేఖనంలోకూడా ప్రవేశమున్నది. మొదటి వివాహం భగ్నమైన తర్వాత నెల్లూరులో అజ్ఞాత దాశరధితో పరిచయమై వివాహంకూడాచేసుకున్నదంటారు. కమ్యూనిష్టు తీవ్రవాదులతో దాశరధికున్న సంబంధాలు బాగాతెలిసే అతనితో వివాహానికి సంసిద్ధతను ప్రకటించిందంటారు. అమధ్య వొకసారి రాజమ్మ మా కార్యాలయానికి కూడా వచ్చింది వేరే వొక సందర్భంలో. చూడడానికి చాలా సరళస్వభావిగానే కనబడ్డది.

లాళ్ళపాలెం హత్యజరిగిన మందట్లోనే రాజమ్మను పోలీసు ఇంటరాగేషనుకు తీసుకుని మళ్ళీ వదిలేశారు.

రష్యాకు వెళ్తున్న రామకోటయ్య కుమార్తె రాజశ్రీ

పట్టణ రైట్ కమ్యూనిష్టుపార్టీ ప్రముఖుడు పి. రామకోటయ్యగారి కుమార్తె కుమారి పి. రాజశ్రీ లుముంబా యూనివర్సిటీలో మెడిసిన్ చదివేందుకు రష్యా వెళ్తున్నది వచ్చేవారంలో. లుముంబా విశ్వవిద్యాలయంలో సీటుదొరికిన మొదటి నెల్లూరు అభ్యర్థిని ఈమే ననుకొంటాము.



వెంకటగిరిలో రాఘవరెడ్డి విజయం

వెంకటగిరి సమితి ఎన్నికలో 29 ఓట్లువుండిన వెంకటస్వామిరెడ్డి, 28 ఓట్లువుండిన రాజాగారు ఓడిపోయారు; 3 ఓట్లు మాత్రం కలిగి, వెంకటస్వామిరెడ్డినుండి చీలిపోయిన పెద్దూరు రాఘవరెడ్డి గెల్చిచూర్చున్నాడు. లెక్కకు రాఘవరెడ్డి రాజాగారి సహాయంతో గెల్చాడుకాబట్టి; ఈ విజయాన్ని రాజాగారిఖాతాన జమ వ్రాయవలసి వుంటుందేమో!

కో ఆప్షన్‌లో స్త్రీ స్థానాలు రెండు వెంకటస్వామిరెడ్డికి వచ్చాయి. ఈ స్థానం వరకు రాఘవరెడ్డి వెంకటస్వామిరెడ్డితోనే వుండినాడు. ఇరె ఒత్తెమకు 32, రామారావు రంగమ్మకు 31 ఓట్లురాగా; రాజాగారి అభ్యర్థులకు 29, 27 ఓట్లు వచ్చాయి.

హరిజనసీటు వచ్చేవరకు రాఘవరెడ్డి 'క్రాస్' చేశాడు. వెంకటస్వామిరెడ్డి అభ్యర్థి మల్లవరపు గున్నయ్యకు 30, రాజా–రాఘవరెడ్డి అభ్యర్థి అల్లం కృష్ణయ్యకు 30 ఓట్లు వచ్చి; లాట్లలో గున్నయ్య గెల్చాడు.

గిరిజన స్థానం రాజా వర్గానికి పోయింది. గొడుగు పాపయ్యకు 31, వెం. స్వా. రెడ్డి అభ్యర్థికి 29 వచ్చాయి.

జనరల్ స్థానాలు చెరివొకటి వచ్చాయి. శ్రీరాం జగదీశ్వరయ్యకు (వెం. స్వా. రె.) 33; బద్దెవోలు దశరథరామరెడ్డికి (రా-రా) 34 వచ్చి గెల్చారు. మన్నెమాల రామచంద్రారెడ్డి 27 ఓట్లువచ్చి, గుంటమడుగు సుబ్బరాజుకు 26 ఓట్లువచ్చి ఓడిపోయారు.

ప్రెసిడెంటు ఎన్నికలో వెంకటస్వామిరెడ్డి ఓట్లులో ఒకటి అటు పోయిందని; రాఘవరెడ్డి విజయం పొందాడని వార్త. మెజారిటీ వివరం ఇంకా ధృవపడలేదు.



స్టేట్ బ్యాంకు ఏజంటు శ్రీ సి. వి. విశ్వనాథన్ బదిలీసందర్భంగా నెల్లూరు చిన్నతరహా పుద్యోగులసంఘం 5 తేది ఏర్పాటుచేసిన విందు సందర్భంగా తీయబడిన చిత్రం. ఎడమనుండి కుడికి వరుసగా – సంఘకార్యదర్శి శ్రీ బి. వి. కృష్ణారెడ్డి, కొత్త ఏజంటు శ్రీ ఎస్. రామమూర్తి, శ్రీ విశ్వనాథన్, సంఘఅధ్యక్షుడు డాక్టరు జె. నారాయణయ్య.

సానుభూతి

రెడ్‌క్రాస్ రేబాల సుబ్బరామరెడ్డి, జనరల్ రేడియో నారాయణరెడ్డి, అసిస్టెంటు ఇంజనీరు పెంచలరెడ్డిగారల జనకుడు; బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు గుండాల బుజ్జిరెడ్డి మామ శ్రీ రేబాల లక్ష్మారెడ్డి సోమవారంనాడు 75 ఏట కాలధర్మం చెందాడు.

● ● ●

మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ పూనాటి మాలకొండయ్య సోదరుడు చినమాలకొండయ్యఅనారోగ్యంతోఅకాలమరణానికి గురియైనాడు. చినమాలకొండయ్య రంగాగారికి వీరభక్తుడు; ధనెంకులకు నమ్మినబంటు.

పైకుటుంబాలకు మా సానుభూతి.


FOR SALE

Two Kirloskar IInd hand Petter Engines in good condition with Pump set.
Please contact:

V. Ranga Reddy,
Door No. 16/2704
Ramalingapuram,
NELLORE

గొప్పపేరు PHILIPS service గొప్పధ్వని

శ్రవణ శుభగంగా అన్ని కేంద్రాలు సుస్పష్టంగా వినడానికి




కొత్త ఫిలిప్స్ బహదూర్ డీలక్స్

ఇంటా బయటా వాడుకునేందుకు అనువైన సెట్టు
వెల: రూ. 119 + పన్నులు

— ఫిలిప్స్ డీలరు —

సాయినాథ్ అండ్ కో
ట్రంకురోడ్డు (ఫోను: 78) నెల్లూరు.



వివాహమునకు–ముందు–వెనుక
పోయిన యవ్వనమును తిరుగా పొందండి

స్వప్నదోష వీర్యదోషములు బిగుతువదిపద్దు, పురుషత్వం తక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్ఖలితం శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం, మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరిడిస్పెన్సరి కో-ఆపరేటివ్ బ్యాంకు ఎదుట, 16/112, ట్రంకురోడ్డు-నెల్లూరు
మంగళగిరిరోడ్డు R. T. C. బస్టాండు ఎదుట, గుంటూరు-1.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సుశాఖ (నీటిపారుదలశాఖ)
సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము, నెల్లూరు సర్కిల్ - నెల్లూరు.

చిట్ టెండరు నోటీసు

కాంట్రాక్టు పద్ధతి: పి. డబ్ల్యు. సీలువేయసిన టెండర్లు I, II మరియు III తరగతులలో (జి ఓ. నెం. 1077 పి. డబ్ల్యు. డి. 10-7-67 తేది ప్రకారం) రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్లవద్దనుండి మరియు ప్రసిద్ధిగాంచిన కాంట్రాక్టు సంస్థలనుండియు ఈ క్రిందకనుబరచిన పనికిగాను నెల్లూరు సర్కిల్, సూపరింటెండింగు ఇంజనీరు (నీటిపారుదలశాఖ) నెల్లూరువారిచే 1-9-70 తేదిన సాయంకాలం 4 గంటలవరకు తీసుకోబడును. ఆదేరోజున సాయంకాలం 4-30 గంటలకు తెరువబడును.

వరుస క్రమము	పనిపేరు	టెండరు దాఖ్య మొత్తం ఖరీదు	టెండరు ధరావతు రుసుం	పనిని పూర్తిచేయ వలసిన కాలము
1.	నెల్లూరుజిల్లా–వెంకటగిరి తాలూకాలోని దక్కిలిగ్రామం–దక్కిలి పెద్దచెరువును వృద్ధిపరచుటకు.	రు. 20–60	రు. 5900 లు.	ఒకసంవత్సరం.

1. టెండరు షెడ్యూలుకుగాను దరఖాస్తులు తీసుకోను ఆఖరుతేది 26-8-70. ఆతేదికి పైబడి యివ్వబడువంటి దరఖాస్తులు సాధారణముగా అనుమతింపబడవు దాఖ్యమొత్తం ఖరీదు దరఖాస్తుతోనే చెల్లించవలెను.
2. టెండరు దాఖ్యమొత్తము సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయములో 27-8-70 నుండి కార్యాలయము పనిచేయు కాలములో పొందవచ్చును (కార్యాలయము పనిచేయు కాలము 10-30 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు)
3. చీఫ్ ఇంజనీరువారి దగ్గర రు. 50,000 లు. డిపాజిటు చేసినటువంటి కాంట్రాక్టర్లు మాత్రం ఈ పనికిగాను కనుపరచిన ధరావతులో 2/5 వంతు మాత్రం చెల్లించిన చాలును.
4. నెల్లూరు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరుగారు పై పనికివచ్చిన ఏ టెండరుగాని లేక మొత్తం టెండర్లుగాని త్రోసిపుచ్చుటకు పూర్తి హక్కులు కలిగియుండును.

-యం. శివరామిరెడ్డి, సూపరింటెండింగు ఇంజనీరు, నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

జి. ప. రాజకీయాలు

(మొదటిపేజీతరువాత)

గతవారం జి. ప. వర్తమానాన్ని వ్రాస్తున్నంతసేపూ అనుమానమే, సందేహమే. అప్రకటిత అధికారఅభ్యర్థి ఎన్. సి. అనే శీర్షిక ప్రశ్నార్థకంగాపెట్టి, తినేసేదృఢంగా ఇవ్వడమూ సందేహంతోనే జరిగింది. అర్థంకాని పరిస్థితులు, పరస్పర విరుద్ధమైన ధోరణులు ఈ మూగినపాటికి హేతువు. చంద్రశేఖరరెడ్డి అభ్యర్థి అనేది, మనుగులోనేనైనా, ఒక దైవు స్పష్టంగా ప్రకటింపబడింది; ఇంకో దైవు గోపాలకృష్ణారెడ్డి, అంబోళనతో అవసమ్మకంతోనే, రెగింపుగా ప్రయత్నం కొనసాగిస్తుండడం మా సందిగ్ధస్థితికి కారణం. అంతర్వాహినంకూ అవ్యక్తంగానే వున్నింది. కనపడనిదానికంటే, కంటిముందున్న దానిశే ప్రాధాన్యతివ్వవలసివచ్చింది. ఏమైతేనేమి అనుమానం నిజమైంది; నిజం నిరుకారిపోయింది!

తల్లక్రిందులుగా నంబడిన ఈ మార్పుకు కారణమేమి? కారకులెవరు?

గతవారం వరకు ముఖ్యమంత్రే అభ్యర్థి పేరు ప్రకటిస్తారని అనుకున్నాం. అది సంజీవరెడ్డిగారి అభిప్రాయాన్ని బట్టే వుంటుందనికూడా భావించాం. కాని ఈ వారంలో కొత్తగా వచ్చినమార్పు 'అభిప్రాయ సేకరణ'. అధికారపార్టీ అని అనుకునేవారిలో మెజారిటీ ఎ. సి., మేగోరెలలో ఎవరికి నుముఖంలో వారే అధికార అభ్యర్థి అనే సూచన ముందుకు వచ్చింది. ఈ ఆలోచన ఎవరిలో బలిగింది? ఎట్లా వచ్చింది? ఎందుకు వచ్చింది?- అనే ప్రశ్నలకు దొరికిన సమాధానాలిది:

శాసనసభ భవనంలో సంజీవరెడ్డి – చంద్రశేఖరరెడ్డి – గోపాలకృష్ణారెడ్డి వున్న వ్యాడు; సంజీవరెడ్డి ఆయిద్దరితో-మీ ఇద్దరు ఎందుకు మాట్లాడుకోకూడదు అని ఒక సూచన చేశాడట. అట్లనే ఎ. సి., మేగోరె మాట్లాడుకున్నారట. ఎనిమిదేళ్లు నువ్వు చేర్మెన్‌గా వుండినావు; ఈసారి నా కెందుకు అవకాశమివ్వకూడదు అని మేగోరె ఎ. సి. ని అడిగాడట. అయ్యా! ఎనిమిదేళ్లుకాని, ఎనభైఏళ్ళుకాని, పదవి చేదా; ఈ దోంలో ఎవరైనా అట్లా విరమించుకున్న పాద్యశ్యాలున్నవా, నన్ను పాత్రం విరమించుకోమంటే మనసొప్పుతుందా అని ఎ. సి. బదులు చెప్పాడట. ఈ మాటల సందర్భంలో మేగోరె మెజారిటీ అభిప్రాయం ప్రకారం పోదాం అని ప్రతిపాదించాడట. సరేఅన్నాడట ఎ. సి. అంతే; ఆ వాప్పందం సంగతి సంజీవరెడ్డికి చెప్పడం, సంజీవరెడ్డి అప్పుడే ప్రక్కనున్న ముఖ్యమంత్రిచేత అవునని పించుకోవడం; అ మధ్యాహ్నమే హైదరాబాదులో వుండిన ఎనిమిదిమంది ముఖ్యమంత్రి భవనానికిపోయి తమ ఓట్లు చీట్లు ఇచ్చిరావడం జరిగిందట. ఇద్దరులో వున్న వారినికూడా ఏంకుంచేయడం, వాట్లా బుధవారం పోయి తమ అభిప్రాయాలు చీటీల ద్వారా చెప్పడం; మెజారిటీ మేగోరె అని ముఖ్యమంత్రిగారు ప్రకటించడం; చంద్రశేఖరరెడ్డి విన్నవదనంతో వికాశిగా నిశ్రమ్మించడం, గోపాలకృష్ణారెడ్డి విజయానందంతో బయటపడడం జరిగిందట. ఈ అభిప్రాయ సేకరణకుముందు ఒక పరతు విధించబడిందిట. మైనారిటీవ్యక్తి మెజారిటీ అభ్యర్థిని బలపరచాలనేది. ఇది హామీలే; ఇద్దరూ మామూలుగానే వొప్పుకున్నారట.

ఇంతకూ ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయంటే- ముఖ్యమంత్రి ఆ వివరాలేమి చెప్పలేదట. పూహాగానాలే మనకు తెలిసిన లెక్కలు. ఒకరు చెప్పడం 10:9 వచ్చాయని. చంద్రశేఖరరెడ్డికూడా ఈ లెక్కను నమ్ముతున్నట్లుంది. కాని ఇంకొకరు ఈ లెక్కను త్రోసిపుచ్చుతున్నారు. ఎ. సి. పక్షంగా పనిచేసినవాడు, ఒత్తిడి తెగలిగినవాడు లేదు. ఆయనకు మూడేమూడు ఓట్లువుంటే, అందులో ఆ ఒక్కటే కాస్తయినా బలంకలిగింది. చెంచురామానాయుడుగారి వంటివాళ్ళ ఎ. సి. కి పూర్తి వ్యతిరేకులు. కోపూరులో ఓడిపోవడం, వెంకటగిరి పాయిదా పడడం ఎ. సి. ని మరీ బలహీనం చేశాయి. ఇటీవలి రాజకీయ ఒడిదుకులవల్ల ఎ. సి. కి శిల్లాలో వుండవలసినంత 'గుడ్‌విల్' లేకుండాపోయింది. ఎ. సి. కూడా దీటో రాజకీయం అడాలనుకున్నాడు; అది తెలిస్తే నష్టమని అడలేకపోయాడు. స్వతంత్రంగా బలపడలేకపోయాడు, స్వతంత్రంగా వ్యవహరించలేకపోయాడు, వూహించిన విపత్తును నివారించుకోలేకపోయాడు. ఒక్క మాటలో చెప్పాలంటే గోపాలకృష్ణారెడ్డికి అన్ని పరిస్థితులు అనుకూలించాయి, అంచరి బుద్ధి అనుకూలించింది; చంద్రశేఖరరెడ్డికి అన్నీ వ్యతిరేకించాయి.

★ ★ ★

సంజీవరెడ్డిగారి పాత్రనుగూర్చి ఏమి వ్యాఖ్యానించాలి? అయన వైఖరి హర్షణీయం కాకపోవడమేకాదు; గర్హనీయమన్నా తేలికమాటే అవుతుంది. చంద్రశేఖరరెడ్డివర్గం అయన విశ్వాసం వుంచదగిన వాడని మేము చెప్పడంలేదు. చంద్రశేఖరరెడ్డికి వ్యతిరేకం చేయడం అవచారమని అనడంలేదు. చంద్రశేఖరరెడ్డికిచేసి

ఒంగోలు జి. ప. వేడి

శ్రీ దిరిశాల రమణారెడ్డి అభ్యర్థి అనేది నిర్ణయం జరిగిపోయిందట; ప్రకటనే తరువాయి అని హైదరాబాదు వార్త.

రమణారెడ్డి అభ్యర్థిత్వాన్ని నాయుడుగారు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాడని; రమణారెడ్డిని తప్ప ఇంకెవరిని పెట్టినా అభ్యంతరం లేదంటున్నాడని; ఈ విషయంలో అయన ఎంతవరకైనా పోవలచుకున్నాడని మరో వార్త. సత్యుల్లోకూడా వ్యతిరేకత తీవ్రంగానే కనపడుతున్నది. వాతావరణం వేడిగావుంది. అబరుకు ఏ మవుతుందో చూడాలి మరి!

తీరవలసిన నైతిక బాధ్యత వున్నదనికూడా వాదించలేము. కాని క్షణక్షణం సీవే ఛేర్మెన్‌వని అశలు కల్పిస్తూ, నమ్మకం పెంచుతూ, అయనదారి అయన్ను వెతుక్కోసికుండా తుదిక్షణంలో నిలువున ముంచడంమాత్రం శత్రువుకూడా చేయతగిందికాదు. ఎన్. వి. కె. అభ్యర్థిత్వంలో ఎన్. సి. తో విబేదాలొచ్చాయి; జి. వ. కోసం ఎన్. సి. ఎన్. వి. కె. ని త్యాగం చేశాడు. తనకు ప్రాణమైన కోనూరు త్రినివాసులురెడ్డికి సంజీవరెడ్డి అపకారం చేస్తుంటే, గుటుక్కున్రుంగి వూరుకున్నాడంటే జి. వ. కోసమే. దాబో బత్తుకో అని గూడూరులో పోరాడుతున్నప్పుడు, సంజీవరెడ్డిప్రత్యర్థులకు సహాయపడుతుంటే కిక్కురుమనకుండా నోరు మూసుకున్నదీ జి. వ. కోసమే. ఇదంతా సంజీవరెడ్డిమీద వున్న విశ్వాసంచేత, నమ్మకం చేతనేకాని ఇంకో కారణంతోకాదు. స్థానికసంస్థల నియోజకవర్గంనుంది ఎం. ఎల్. సి. గా పోటీసంటే, తనకోసం జి. వ. ను వదిలవద్దని సంజీవరెడ్డి సలహా చెప్పినపుడు శిరసావహించింది మాయి నమ్మకంతోనే. అటువంటి చంద్రశేఖరరెడ్డికి 'ద్రోహం' చేయడమనేది శోచనీయమైన విషయం. దీనివల్ల చంద్రశేఖరరెడ్డికంటే, సంజీవరెడ్డికే ఎక్కువ నష్టమని మా అభిప్రాయం. చంద్రశేఖరరెడ్డికి పోయేది జి. వ. మాత్రమే; కాని సంజీవరెడ్డి విలువైన నమ్మకాన్నే పోగొట్టుకున్నాడు.

★ ★ ★

ఒక్క చంద్రశేఖరరెడ్డి విషయంలోనే ఇట్లా వ్యవహరించాడా అంటే; మేగోరెను కూడా మొన్నటివరకు హెచ్చించకుండా వదలలేదు. ఈ పరిశీలకుడు గతవారంలో ఇదారు రోజులపాటు హైదరాబాదులో వుండి, అందరి అభిప్రాయాలు తెలుసుకునే అవకాశం కలిగింది. మేగోరెకు సంజీవరెడ్డి అండగా నిలిచివుండవచ్చు. సంజీవరెడ్డి లేకుంటే మేగోరెకు మెజారిటీ వచ్చివుండేది కాదు, ఆయన అభ్యర్థి అయివుండేవాడు కాదు. కాని సందిగ్ధంలో పెట్టిన నరకమే కనపడుతుంది కాని, ఈ సహాయం కనపడదు.

రాజకీయాలలో ముక్కుసూటి వేరాలు లాభపాటివి కావనేది సత్యం కావచ్చు. రాజనీతిని కుటిలనీతి అంచారనేదికూడా తెలుసు. ఎంత రాజకీయాలైనా మానవనీతి అనేది వుంటుంది గదా? సంజీవరెడ్డి రాజనీతిజ్ఞత పేపో కూడా మాకు బోధపడడంలేదు. పి ఋణంలో జరిగేది అ ఋణంలో అంచరికీ తెలుస్తుండినది. ఏ నిమిషంలో ఎవరికి ఏ బి మాట చెప్పింది అంచరికీ వినబడుతుండినది. అందులో రహస్యంలేదు; రహస్యం అనుకోవడం పొరపాటు. అదీ పోనిండి: తానుగా ఎవరిపేరు చెప్పి నిష్ఠూరానికి గురికాకూడదని సంజీవరెడ్డి అభిప్రాయపడినాడు. ఆ 'శని' ముఖ్యమంత్రి నెత్తిన త్రోయాలనుకున్నాడు. దానికి ఈ 'అభిప్రాయసేకరణ' వుత్తమమార్గం అనుకున్నాడు. కాని తన నోటిగుండా పేరు చెప్పడంఎంతో, తన మనుషులు ఓటివ్వడం అంతేననే సంగతి అయన వూహించలేదు. సంజీవరెడ్డి సహాయంలేదే ఏ అభ్యర్థికీ మెజారిటీ లేదనేసంగతి అందరికీతెలుసు. ఇప్పుడు గోపాలకృష్ణారెడ్డికి 13–16 ఓట్లు వచ్చాయంటే, సంజీవరెడ్డి బలపరచకుండా వచ్చాయనుకునే అవకాశముండడం. పోసి ముఖ్యమంత్రి బలవంతంమీద గోపాలకృష్ణారెడ్డిని బలపరచవలసివచ్చిందనుకుందామంటే; ఆ సంగతి అప్పుడైనా ప్రకటించివుంటే ఆ పోహలకు అవకాశం లేకుండావుండేది. ఇప్పుడు మేగోరెకు తన బలాన్నిచ్చాడనేది, తానొకపక్షం వహించాడనేది స్పష్టం.

ఇదంతా మేము చంద్రశేఖరరెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరచడానికి వ్రాయడంలేదు. ఆయన అభ్యర్థిగా తప్పక నెలక్కు కాబడవలసినవాడనేదికూడా మా వుద్దేశ్యంకాదు. జి. వ. ను వదలి, వేరొకరంగానికి పోవాలని గట్టిగా అభిప్రాయపడిన వాళ్లము., ఆ సలహాను నిర్మొగమాటంగా చెప్పిన వాళ్లము మేము. చంద్రశేఖరరెడ్డి అక్కడ హైదరాబాదులో, ఇక్కడ నెల్లూరులో సదభిప్రాయాన్ని సంపాదించుకోలేకపోయాడనే విషయాన్ని గుర్తించిన వాళ్లం మేము. కాని ఆమధ్య సంజీవరెడ్డి అనుసరిస్తుండిన హుందావైఖరికి ముగ్ధుడైన ఒకవ్యక్తి ఈపరిశీలకుడు. దాన్ని నిల్చుకోలేకపోయాడనే ఆశాభంగమే అవేవనే ఈ రాత. ఒక్కదానికి సంతోషం. మేగోరె హార్డ్ నాన్నైనా నెరవేర్చినవాడైనాడు. మేగోరెను అభ్యర్థిగా నిర్ణయించడంద్వారా, ప్రత్యర్థులను పొటీవిరమణ ఆలోచనలో పెట్టగలిగాడు!

★ ★ ★

ఇంతకూ పోటీ ఏమైనావుంటుందా?

మాకు నమ్మకంగా తెలుస్తున్నది దానినిబట్టి, పోటీ వుంటుంది. సిండికేట్ నాయకులనేవాళ్ళే ముఖ్యమంత్రి వద్దకు పోయి పోటీ పెట్టబోమని హామీ ఇచ్చివచ్చినపుడు ఇక పోటీ పెట్టేదెవరు? పోటీనివారణలో చెంచురామానాయుడుగారి కృషి ఎక్కువగా వున్నదంటారు.

★ ★ ★

అభ్యర్థిత్వం రోజోయిన చంద్రశేఖరరెడ్డి ఒక్కక్షణం హైదరాబాదులో నిల్చి వచ్చులేదు; 8 తేది రెడ్డివారికే నెల్లూరు వేదుకున్నారు. గుర్తుకుండుంటే తనకు పైళ్లు పంపవద్దని చెప్పాడు; ఇందిరున్న ఆఫీసు టెలిఫోన్ తీసివేయమని వ్రాశాడు; పర్సనల్ అసిస్టెంటు వుండవోడు; ముఖ్యమంత్రి, సంజీవరెడ్డి, జి. వ. సభ్యులకు కృతజ్ఞతా టెలిగ్రాములు వ్రాసేశాడు; జి. వ. సిబ్బందికి బిడ్కోలు అల్పాహారమిచ్చి చేశాడు; పాటి ఆలోచనలు గీటోజనలు చేసేశవున్నాడు. చాల తీక్షణంగా, గంభీరంగావున్నాడు. వదిన్లనే కానసాగాలని మా అభిలాష.

మేగోరె ఇంకా రాలేదు; 9 తేది వస్తాడట. సంజీవోజీలా చేరశేదు. పిల్లు వస్తూ వస్తూ పీటు తెస్తారో తెలియదు. సంజీవ రెడ్డిగారు కూడా 10 తేదీకే రావచ్చు.

తుదివార్త: శ్రీనివాసమహత్ రాజయ్య పోటీవుండేట్లుంది.

—హా. రా. ప.

జవ్వాద్ భారతి– కావలి

ప్రీ యూనివర్సిటీ (PUC) కోర్సులో చేరదలచిన విద్యార్థులు 10–8–70 సోమవారం నాడు ప్రిన్సిపాల్‌గారిని కూడవలసినది.

ఇంటర్మీడియట్ బ్రాంచీలలో మొత్తం 40 సీట్లున్నవి. చేరదలచుకున్న విద్యార్థులు వెంటనే ప్రిన్సిపాల్‌గారిని కలుసుకోవలెను.

ఎం. పట్టాభిరామారెడ్డి
ప్రిన్సిపాల్,
కావలి 7–8–70.

నెల్లూరు సబార్డినేటుజడ్జికోర్టులో

E. P. 6 of 70 O. S 218 of 50

వేమన వేరంబాలమ్మ —డి. హో. వేమన వెంచయ్య, చుంచులూరు, ఉదయగిరి తాలూకా —వె. డి.

ఈ నెంబరు వారంటు అమలుదరఖాస్తుమీద ప్రతివాదికి రూలంనోటీసుకుగా 14–8–70 తేదికి వాయిదా వేయబడివున్నది. ప్రతివాదికిగల అభ్యంతరములేమైన వున్నయెడల ఆరోజుహాజరై తెలుపుకోనియెడల ప్రతివాది తాలూకు డిక్రీదారికి బార్జిగావుండే స్థిరాస్తిని వేలముసకు పుత్రర్వు చేయబడును.

—చివుకుల సత్యనారాయణమూర్తి,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

బొడ్డువారిపాళెం గ్రామపంచాయతీ

టెండరు నోటీసు

ఈదిగువ ఉదహరించిన పనులుచేయుటకు సీలువేయబడిన టెండర్లు ఈ క్రింది నిబంధనలు చేసినవారిచే 17-8-70 తేది సాయంత్రం 5 గంటలకు బొడ్డువారిపాళెం పంచాయతీ కార్యాలయములో తీసివేయబడును. అదేరోజు 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. మిగిలిన వివరములకు ఆఫీసు పనివేళలలో కార్యనిర్వహణాధికారినుండి తెలిసికొనవలెను.

1. కమ్మపాళెంలో G. N. T. రోడ్డు నుండి రీడింగురూమువరకు 1 వర్షానా సైడుకాలువ నిర్మాణం ఎస్టిమేటు మొత్తం రు. 2,200 లు. ధరావతు రు. 110 లు. పనికాలము 1 1/2 మాసం.

2. కమ్మపాళెంలో G.N.T. రోడ్డునుండి రీడింగురూమువరకు రోడ్డు 1 వర్షానా రిపేరుచేయుట. ఎస్టిమేటు రు. 2,500లు. ధరావతు రు. 125 లు. కాలము 1 1/2 మాసం

ఎం. వి. రామయ్య,
గ్రూప్ ఎగ్జిక్యూటివ్ అధికారి,
గుండవరం.

బహిరంగ వేలము

▼

శ్రీ కె. సంపత్‌రావ్, రాంపిది, గూడూరువారి ఆధ్వర్యాన, బకాయివుంది కాల పరిమితిగలదని వ్యక్తికి పరిమితి కలిగిన బకాయి పత్రాలు 18-3-67 నుండి 26-3-68 తేది వరకు A 1001 నుండి 5000 నెంబరు వరకుగల పత్రాలలో షుమారు 200 అంకె ఉమ్మడి స్టోరూములో 11/152 నెంబరుగల యింటిలో 15-8-67 మధ్యాహ్నం 1 గంట నుండి వేలముచేయబడును.

కె. వి. రామకృష్ణారావు.

ప్రభుత్వము అనుమతించిన వేలముదారు.



అమృతాంజనమ్ము

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ లిమిటెడ్

పద్యాలు-గేయాలు

టేకిట్ యీజీ

'రసిక్'

నేనూ కీర్తి కాముకుణ్ణే
కాని, ఏంలాభం?
వాదుమొంటో పిడుమొంటో
తేల్చిచెప్పలేనివాణ్ణి.
వ్యాకరణపు వల్లకాటిపై
వ్యాసపరంపర వ్రాయలేనివాణ్ణి.
రాగిరేకులా, రాతిపలకలా పరిశోధించి
కొండనుత్రవ్వి ఎలుకను పట్టలేనివాణ్ణి.
పాతదానికల్లా పల్లకి పట్టలేనివాణ్ణి
క్రొత్తదనిచెప్పి నెత్తినెక్కించుకోలేని వాణ్ణి.
అరసున్నలు పెట్టలేనివాణ్ణి
అందంగా ఏడ్వలేనివాణ్ణి.
ఛందస్సులో అముడలేనివాణ్ణి
కావ్యమత ఒక్కపే దాటలేనివాణ్ణి.
పుష్పవర్ణనలతో చక్కటకథల్లి
పరితలపై మద్యమందు చల్లలేనివాణ్ణి.
కార్లలో షికార్లకెళ్లే ఖరీదైన జీవితాలచుట్టూ
కమ్మకథని కథలువండి వడ్డించలేనివాణ్ణి.
కళాశాల యువతీ
యువకుల ప్రేమాయణాల్ని
కమనీయంగా గానంచేయలేనివాణ్ణి.
పరకీయ శృంగారాన్ని
పరమరమ్యంగా వర్ణించలేనివాణ్ణి.
పేజీకొకణ్ణిపెళ్ళి, పెంపొసెంచుకుంటూవెళ్ళి
పిల్లల్లతో దాంపత్యాని ప్రబల్ని
పాడలగొట్టలేనివాణ్ణి.
అహాలంగోపాల మానందింపదగ్గదంటూ
అర్థమైన ప్రతిదిబ్రానికీ
సర్టిఫికేటివ్వలేనివాణ్ణి.
సర్వజ్ఞత్వమారోపించుకుని
తగుదునమ్మా అని
'సందేహాలకు సమాధానా'లివ్వలేనివాణ్ణి.
అర్థంకానిభాషలో అర్థంలేని 'ఇజా'లపై
ప్రచారసాహిత్యాన్ని
ప్రభవింపజేయలేనివాణ్ణి.
కవితకు విలువలా, వలువలా
రెండూ లాగివేసి
నగ్నంగా దానిచేత నడివీధిని
నాట్యంచేయింపలేనివాణ్ణి.
గత్యంతరంలేదంటూ సిగ్గువిడిచి
గట్టుమీదపెట్టి
ఆడపేరులో రచనలప్రొత్సాహించుకోలేనివాణ్ణి.
ఒకటికి రెండర్థాలతో, ప్రేక్షకులం
లొట్టలేసేలా
సినిమాలకు మాటలా, పాటలా
వ్రాయలేనివాణ్ణి.
అమాత్యులకూ, అకాడమీలకూ
ఆమడదూరంలో వున్నవాణ్ణి.
ఇంత అసమర్థుణ్ణి
నన్ను,
ఘనతవహించిన ఏ సాహిత్య
మాసపత్రికా పతివ్రత
అనుగ్రహిస్తుంది!
ఏ వారపత్రికామతల్లి
కనికరిస్తుంది!
ఏ ప్రచురణకర్త
పలుకరిస్తాడు!
ఏ పాఠకుడు
మెచ్చుకుంటాడు!
మరి, నేనూ కీర్తికాముకుణ్ణే
కాని, ఏంలాభం?

పడవ

శ్రీ వై. వి. రమణారెడ్డి

కదిలింది కదిలింది
కదిలింది నా పడవ
మలిసంజ బీహాల
తళుకు క్రొందళుకులా
జలముపై తొలుకాడ
వలపువన్నెల చిల్క
వన్నెలలో నా పడవ
చెన్నుదన్నుచు నేగ ॥కదిలింది॥

నలుగడల చీకట్లు
అలుముకొనుచూ వచ్చె
నడిమధ్య నా పడవ
సుడి (సుడి) లాగు చెలువొంది
సుడిలోన పడిగాను
పడిపోవునో
తడబడుచు తీరాన్ని
పడి చేరునో ॥కదిలింది॥

హోరనుచు ఘోరనుచు
ఏరులై ప్రవహించె
అంతకంతకు స్వరము
అధికమించెను దిశల
స్వరములో నా పడవ
లీనమై పోవునో ॥కదిలింది॥

అలలన్ని వీకమై
అంచాల ఈటలై
చెలరేగి పరువెత్తి
పరుగులో నా పడవ
బ్రద్దలయి పోవునో
నురిగిగొనుచూ వచ్చి
దరిచేరునో ॥కదిలింది॥

ఇంచుమించుగ నదిని
ఇరువదీ రేండ్లుగా
తడబడిన చేతులతో
పడవ నెట్టితి నీ
పడవలో నా బ్రతుకు
బరువు వేసితి నీ
బరువుతో నా పడవ
పరదలో గలయునో ॥కదిలింది॥

మురువు లొలికే కొయ్య
ముద్దుగొలిపే కొయ్య
పరువు నిలిపే కొయ్య
బంగారు కొయ్య
కొయ్య ఒక్కటి మెట్లొ
కొట్టుకొనుచూ వచ్చె
వాటముగ పడవకూ
పోటుగా నిలుమందె
పోటుతో నా పడవ
బుటక వేయునో ॥కదిలింది॥

చల్ల గాలుల తీగ
జగమంతయును అల్లె
కొల్లగా బొల్లి
మల్లె పూవాయునో
పూతలో నా పడవ
పులకరింతల దేవి
పండువెన్నెల ప్రింగి
వెండివన్నెల గ్రక్కి
పోటుకొయ్యను గలసి
పాడుపునవ్వుల దేవి
యేటి గిట్టును చేర
యేతెంచునో ॥కదిలింది॥

కాలానికి కాలదోషం

'కృష్ణప్రియ'

కాలచక్రం అనుక్షణం తిరుగుతూనేవుంది
ఒక్కక్షణం ఆగమన్నా ఆగక
ముందుగా ఆహ్వానించినా రాక
వృద్ధిక్షయాలు లేని కాలం
అలా సాగిపోతూనేవుంది
పగలువెనుక రేయి, రేయివెనుక పగలు
నాకు తెలిసినప్పటినుంచి
కాలం
ఇలా సాగుతూనేవుంది.
కనీసం
నేనిది వ్రాసేటప్పుడన్నా
తన్నుగురించి నేనేంవ్రాస్తున్నానో
తెలుసుకోవాలనే ఆత్రుతతో
ఓక్షణం
ఆగుతుందని ఆశించా.
కాని నా ఆశ
నిరాశే అయింది.
కాని
నాకు తెలిసినప్పటినుంచి
మనుషులు మారుతున్నారు
అనుక్షణం మారుతున్నారు.
మారిన మనుషులు...
కాలం మారిందంటున్నారు.
పచ్చకాగితాలు పుచ్చుకొని
పార్టీని బలపరచేవారు
ఓట్ల బలంతో
కోట్లు కూడబెట్టేవారు
కద్దరు గుడ్డల్లో
ఖరీదైన మద్యం దాచేవారు
నానాటికీ, నాకు తెలిసినప్పటినుంచి
పెచ్చుపెరిగి పోతూనేవున్నారు.
విప్లవాల పేరుతో
వారి దోపిడీగాళ్ల
జాతి, మత విభేదాలతో
బలాబలాలు చూసుకొనేవారు
ఉద్యమాల పేరుతో
ఊరేగింపులు జరిపేవారు
నానాటికీ, నాకు తెలిసినప్పటినుంచి
పెచ్చుపెరిగి పోతూనేవున్నారు.
నీతిని, న్యాయాన్ని నమ్ముకొని
అందరిలా మారలేక
కన్నీరుకార్చే అభాగ్యుని చెంతచేరి
కలికాలం బ్రదర్!... కలికాలం
మనమంతా కేవలం
నిమిత్తమాత్రులం... అంటూ
నమ్మబలుకుతున్నారు.
అంతేకాదు
కలికాలం
పాడుకాలం
పాపిష్టికాలం...
అంటూ
కాలాన్ని దుమ్మెత్తి పోస్తున్నారు.
అందుకే
అడుగుతున్నాను... ఉండబట్టలేక
ఓ కాలమా!
నీకుగాని కాలదోషం పట్టలేదుగదా!
దీనికంతా కారణం నువ్వా???

సిలోన్

(4 వ పేజీకొరవ)

యలు, మన కిక్కడ 120 రూపాయల లేటుంది.

అక్కడ వ్యాపారమంతా రోజుకు 8 గంటలే. ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటలవరకు. సాయంత్రం 5 దాటితే వొక్క షాపుకూడా వుండదు. అక్కడ రోడ్లకు నంబరింగ్ సిస్టమ్, నంబర్లప్రకారం పాలో అయిలేదాలు.

ఇక్కడ మాడదగిన ప్రదేశాల్లో హార్బర్ వొకటి. అన్నిదేశాల స్టీమర్లూ వుంటాయి. స్టీమ్‌బోటులో అంతా గబగబతిరిగి చూడేందుకు 1 గంటకాలం పట్టింది, దీన్నిబట్టి వూహించవచ్చు ఎంత పెద్దదో. రేడియో స్టేషన్ ప్రపంచ ప్రఖ్యాతిగాంచినది. 'సిలింగ్ హౌస్' అక్కడి వాటిల్లోకల్లా పెద్ద భవనం, 10-12 అంతస్తులున్నవి. డిహివాలా 'జూ' ప్రపంచంలో వున్న వాటిల్లోకల్లా ఇది పెద్దది. రకరకాల వింత జంతువులన్నీ వున్నాయి.

కొలొంబోనుండి 72మైళ్ళు 'గల్లె'. డచ్ వారి కోట ఇక్కడ చూడదగింది. ఇక్కడనుండి 'మతారా' వెళ్లాము. 132 అడుగుల బుద్ధవిగ్రహం వుండడం ఇక్కడ విశేషం. ఇంత ఎత్తయిన బుద్ధవిగ్రహం ప్రపంచంలో మరెక్కడా లేదంటారు.

అక్కడనుండి 'కారిరి' గ్రామం చేరుకున్నాం. దక్షిణాదిన 'పళని' వలె ఇక్కడి సుబ్రహ్మణ్యస్వామి ప్రసిద్ధి. రామకృష్ణ మఠంవారి ఆధ్వర్యంలో ఇక్కడొక పెద్ద సత్రముంది. ఫలహారాలు, భోజనాలు వుచితంగా ఎన్నివేలమంది వచ్చినా పెడతానే వుంటారు.

ఇక్కడనుండి నూరుమైళ్ళు అద్భుతమైన పర్వతాలమధ్య సుందరమైన ప్రకృతి దృశ్యాలుచూస్తూ టీతోటలు, కొత్తకెనాల్ మరిపించే లోయలు, జలపాతాలు, రబ్బరు, తేయాకు తోటలు చూస్తూ 'అశోకవనం' దర్శించాము. రావణాసురుడు సీతను వుంచిన స్థలంగా దీన్ని భావిస్తారు అక్కడివారు. అక్కడనుండి 'నువార ఎలియా' చేరుకున్నాం. సిలోన్‌లోకల్లా ఎత్తయినదీ, విశ్రాంతి స్థలాల్లోకల్లా పెద్దది. సముద్ర మట్టానికి షుమారు 7 వేల అడుగుల ఎత్తున వున్నది. ఇక్కడి 'జవోలియా' జలపాతం చాలా థ్రిల్లింగ్‌గా వుంటుంది.

'కాండి' చేరుకున్నాము. సెంట్రల్ సిలోన్‌కు ముఖ్యపట్టణం. ప్రపంచంలోకల్లా పెద్దదైన రాయల్ బొటానికల్ గార్డెన్స్ 147 ఎకరాల విస్తీర్ణంలో వుంది. వేలాదిరకాల పూలచెట్లు ఎంతో మనోహరమైనవి వున్నాయి. నలుమూలల నుండి సైన్సుకు సంబంధించిన ఎన్నో మొక్కలను తెచ్చి భద్రపర్చారు. బుద్ధభగవానుడి దన్ను స్థూపంలో భద్రపర్చి వున్నారు. బుద్ధుని బంగారు విగ్రహాలు, గోపురాలు వున్నాయి. ఇక్కడే వొక మ్యూజియం కూడా వుంది.

కాండినుండి 'దాంబుల్లా' చేరుకున్నాం. బుద్ధుడు విశ్రమించిన ఆకారంలో ఎత్తయిన కొండమీద (300 మెట్లు) ఆలంకాలో వలె మలచివున్నారు.

'పొలొన్నరువా'లో రాతి సహాలు విశేషం. బుద్ధుని విగ్రహం వొకటి నూరడుగుల ఎత్తులోవుంది. మరొకటి విశ్రమించిన ఆకారంలోకూడావుంది. ఇక్కడకు దగ్గరలోనేవున్న 'ట్రింకోనామలై'లో రావణాసురుడు నెలకొల్పినదట వొక వినాయకుడి దేవాలయం వుంది. 'హాలి హాట్‌వాటర్ స్ప్రింగ్స్' ఏడుదాకా వున్నాయి. వేణ్ణీళ్లు ఎన్నికావాలన్నా అన్నీ తీసుకొని వేలమంది స్నానం చేస్తుండినా, పూటవలె వూరుతూనేవుంటాయి. చాలా ఆరోగ్యకరమైనవటకూడా.

ఇక్కడ కొండమీద కోనేశ్వర దేవస్థానంవుంది. మొదట రావణాసురుడు తెచ్చిన శివలింగం వొక చెట్టుకింద వుండాదట. అక్కడనుండి తర్వాత ప్రక్కన దేవాలయంలో దాన్ని ప్రతిష్ఠించారట. నిత్యం ఆ చెట్టుదగ్గర మొదటపూజ జరిపి తర్వాత దేవస్థానంలో పూజచేస్తారు. ఇక్కడనుండి సిలోన్ పెద్ద పట్టణాల్లో రెండవదైన 'జాఫ్నా' చేరుకున్నాము. ఇక్కడి 'కీరిమలై వాటర్‌స్ప్రింగ్స్' ప్రసిద్ధమైనవి. సముద్రం ప్రక్కనేవున్న మనోహరమైన మంచినీటికొలను వొక ఆకర్షణ.

ఇక్కడనుండి 'అనురాధపురం' చేరుకున్నాం. ప్రాచీనమైన పట్టణం. ఇక్కడ బౌద్ధపరమైన ఎన్నో విశేషాలున్నవి. ప్రపంచంలోని ఎత్తయిన బౌద్ధస్తూపాల్లో ఇదొకటి. ఈ స్థూపావరణంలో బుద్ధవిగ్రహంగల దేవాలయమొకటివుంది. ముఖవర్చస్సులోను, తేజస్సులోను ఇక్కడి విగ్రహం గొప్పగా వుంటుంది. సంఘమిత్ర (బుద్ధగయ)నుండి తెచ్చిన రావిచెట్టు కొమ్మ ఇక్కడ మహాపవిత్రమైన వృక్షమై పూజింపబడుతున్నది. బంగారుపోత కమ్ములతో చుట్టూ అలంకరింపబడివున్నది.

ఇక్కడనుండి కొలొంబోకు తిరిగివచ్చి నేరుగా విమానంలో మద్రాసు చేరుకున్నాము. కారల్ ట్రావెల్స్ అధ్వర్యాన మా సిలోన్‌యాత్ర జయప్రదంగా ముగిసింది.

మాకు వొక్కొక్కరికీ అయిన ఖర్చు 600 రూపాయలకు మించలేదు. ఒక్కొక్కరం అరడజను చెట్టిన పట్టులా తెచ్చుకున్నాం, లవంగాలు, కొబ్బరినూనె కొంచెం కొంచెంగా తెచ్చుకున్నాం. వీటి ధరలు తేడా చూసుకుంటే మా ప్రయాణఖర్చుల్లో సగభాగం మిగిలినట్లే. ఇంత తీపిగా వొక విదేశానికి వెళ్ళరాగలిగిన అనుభవంమాత్రం మరుపురానిది.



ఇదేమి అన్యాయం?

ప్రపంచంచేత జోహార్లు అందు కొంటున్న ఉత్తమ భారతీయ చిత్రాలు ప్రదర్శించే థియేటర్లు లేవా ఈదేశంలో?

రష్యాకు వెళ్తున్న వంశాఖి సంస్కార్

రేపు సెప్టంబరులో రష్యాలో జరుగు తున్న కన్నడఫిల్మ్ వుత్సవాల్లో ప్రదర్శిం చేందుకు మన 'వంశాఖి' ప్రయోగాత్మక చిత్రం 'సంస్కార్'ను ఎన్నికచేసారు. సంస్కార్ మొత్తానికి పెద్ద సంచలనాన్నే కల్గిస్తున్నట్లున్నది.

సత్యజిత్ రాయ్‌గారి సరికొత్త చిత్రం 'అరణ్యంలో రాత్రింబవళ్లు' (అరన్యేర్ దిన్‌రాత్రే) బెర్లిన్ వుత్సవాలకు వెళ్లివచ్చింది. మృణాల్‌సేన్‌గారి 'భువన్‌షోమ్' చిత్రం బొంబాయి థియేటర్లలో మామూలు రాత్రి ఆటల ప్రదర్శనకు నోచుకోక ఉదయం ఆటల క్రింద ప్రదర్శింపవలసి వచ్చిందట. ఫిల్మ్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారి సాయంతో బాసుచటర్జీ నిర్మించిన ఉత్తమ కళాత్మక చిత్రం 'సారాఆకాశ్'ను ప్రదర్శించడానికి సినిమాహాల్లు కరవయ్యాయట.

ఇదెక్కడి అన్యాయం? ఎక్కడెక్కడో విదేశాల్లో ప్రదర్శింపబడుతూ, విదేశీయులచే గొప్ప చిత్రాలుగా కీర్తింపబడే ఉదాత్తమైన భారతీయ చిత్రాలను ప్రదర్శించే భారతీయసినిమా థియేటర్లు ఈ భారతదేశంలోకరువుగావడం ఆశ్చర్యంగానేవుంది. ఇది ఆశ్చర్యంగాదు- విషాదం, శోచనీయం! మనగొప్ప మనం తెల్సుకునే వీలులేని దౌర్భాగ్యం. మన ప్రతిష్ఠ మనకు ఎరుకే లేకుండా పోతున్న విషాదం. ఈ శోచనీయమైన పరిస్థితికి విరుగుడేలేదా? విదేశీ చిత్రాల ప్రదర్శనకు మాత్రమే అంకితమై పోతున్న శఫైర్లు, ఆనంద్‌లు, దేవీ థియేటర్లు, లీలామహళ్లు పెరిగిపోతున్న ఈ దేశంలో మన భారతీయుల కళాపటిమకు, వైభవానికి ప్రతీకలుగా కీర్తింపబడుతూ ప్రపంచంచేత జోహార్లు అందుకుంటున్న ఉత్తమభారతీయ చిత్రాలను ప్రదర్శించే, కనీసం వారాంతపు ప్రదర్శనలుగానైనా ప్రదర్శించే థియేటర్లు, నిర్మాణం గాకపోవడం అన్యాయం. ఈ ధోరణిని అరికట్టేందుకు ప్రధాననగరాల్లో మంచి చిత్రాలకోసం పడిచచ్చే ప్రేక్షకబృందాలు తీవ్రంగా ఆలోచించవల్సిన తరుణం ఆసన్నమైంది.

చిత్రాల ఎగుమతివల్ల 4 కోట్లు పైగా ఆదాయం

గతసంవత్సరంలో భారతీయ చలన చిత్రాల ఎగుమతులవల్ల ఆదాయం 4.34 కోట్ల రూపాయలకు పెరిగిందట. బాగానే వుంది. నాసిరకాలైన విదేశీచిత్రాల దిగుమతులవల్ల మనం చెల్లించే మూల్యం సంగతో? అదికూడా అంతకంటే ఎక్కువే పెరుగుతుంది. ఇక్కడకూడా మనలోటు కొట్టొచ్చినట్టు కనపడ్తుంది.

బాపు చిత్రం

బాలరాజుకథ(తమిళకథానువాదం)తో బాటుగా నిర్మాణం దాదాపు పూర్తయి విడుదలకు సన్నాహాలు పూర్తిచేసుకుంటున్న బాపూ మార్కు మరోచిత్రం 'ఇంటి గౌరవం'. ఈ చిత్రంలో చెప్పుకోదగిన విశేషాలు రెండున్నాయి. పి. ఎస్. కృష్ణారావు అనే కొత్త ఫోటోగ్రాఫర్, అరుణ అనే కొత్తతార పరిచయం కాబోతున్నారు.

బాపు దర్శకత్వంలో తయారవుతున్న చిత్రంగాబట్టి మాటలు వ్రాసింది ముళ్లపూడి వెంకటరమణే. నాగభూషణం, శోభన్ బాబు, జగ్గారావు, చంద్రమోహన్, జానకి, అరుణ, సాక్షి రంగారావు, అత్తా, కాకరాల వగైరాలు నటిస్తున్నారు. విడుదలకు తుదిమెరుగులు దిద్దుకుంటున్నది.

సావిత్రి దర్శకత్వం: వీత్‌నామ్ హవుస్

మహామహా కొమ్ములుతిరిగిన దర్శకులు తీసిన చిత్రాలకంటే సావిత్రి తీసిన చిత్రాలు చప్పగావీమిలేవు,పాజిటివ్‌గాచెప్పాలంటే- సినిమానికి బాగనే వున్నాయి. ఆమె ఇంతవరకు నాలుగుచిత్రాలు తీసింది తన సొంత దర్శకత్వంక్రింద- చిన్నారిపాపలు, మాతృదేవత, కొలంత్తె పుళగం, మూగమనసుల్ని తమిళంలో 'ప్రాప్తం' పేర తీసింది. ఇప్పుడు అరవంలో నాటకంగా, సినిమాగా పెద్ద ఖ్యాతిబడసిన 'వీల్ నాం హవుస్' ను తెలుగులోకి దించాలని చూస్తున్నది. ఈ చిత్రంలో జగ్గయ్యతోబాటు తానూ వొక ప్రధాన భూమికను నిర్వహించాలని వుందట.

మొత్తానికి మన తెలుగు సినిమాలకు ఇతరభాషలనుండి రెడీమేడ్ సరకు లభ్యమవుతున్నది.

మళయాళ స్త్రీ

మలయాళంలో బాగాపోయిన 'స్త్రీ'ని తెలుగులో తీయాలని ఎం. ఎస్. నాయర్ సంకల్పించి హక్కులుకూడా కొనేసాడు. నాయర్ కూతురు చంద్రకళే యిందులో హీరోయిన్. శోభన్‌బాబు హీరో. ఆత్రేయ సంభాషణలు వ్రాస్తున్నారు.

రెండు కుటుంబాల కథ

తెలుగులో ఆడవాళ్లు వ్రాసిన నవలలు రూపం మార్చుకొని వెండితెర నలంకరిస్తున్నాయి. ద్వివేదుల విశాలాక్షిగారు వ్రాసిన 'వారధి' అనే నవలను తెలుగు సినిమాల్లో కాస్ట్యూమ్స్ డిజైనరుగా పనిచేస్తున్న వి. ఎస్. గాంధీ 'రెండు కుటుంబాల కథ'గా వెండి తెర మీద కెక్కిస్తున్నారు. సి. ఎస్. రావు దర్శకులట.

జానకి, కృష్ణ, విజయనిర్మల, ప్రభాకరరెడ్డి, ధూళిపాళ, రాజ్‌బాబు, బాలకృష్ణ, కాకరాల, అనూరాధ, శ్యామల, నిర్మల, సీతాదేవి ఇత్యాదులు నటవర్గం. మాటలు- పినిశెట్టి, సంగీతం-ఘంటసాల.

గిడుతూరిగారి కథానాయకురాలు

గిడుతూరి సూర్యంగారు మొత్తానికి అష్టపడి ఇష్టపడి చిత్రాలు తీస్తునేవున్నారు. 'కథానాయకురాలు' పేరుతో ఇప్పుడు ఆయన వొక చిత్రాన్ని తీస్తున్నారు. పేపర్ వర్క్ పూర్తయి షూటింగ్ దశకొచ్చింది. కథను, స్క్రీన్‌ప్లేను ప్రసాదించడంతో బాటు దర్శకత్వంకూడా సూర్యంగారే నెరవుతున్నారు.సంభాషణలు రెంటాలగోపాలకృష్ణ కూరుస్తున్నారు. వాణిశ్రీ హీరోయిన్, శోభన్‌బాబు హీరో. పక్కనటులు - నాగభూషణం, రాజ్‌బాబు, అల్లు రామలింగయ్య, ఛాయాదేవి, పుష్పకుమారి.

కుటుంబ కథలు

కుటుంబాలపేరుతో ఇప్పటివరకు రెండు చిత్రాలు వచ్చాయి. ఇప్పుడు మరో రెండు చిత్రాలు తయారీలో వున్నాయి. కుటుంబ సెంటిమెంట్ దుబ్బా నిర్మాతల ఆలోచనలు తిరుగుతున్నవనే ఇగారసూచన. కె. ఎస్. ఆర్. దాసు అనే ఆయన దర్శకత్వంలో దాదాపు పూర్తయి విడుదలకు సిద్ధంగావున్న చిత్రం 'బంగారు కుటుంబం'. అంజలీదేవి, రాజశ్రీ, విజయనిర్మల, ఛాయాదేవి, విజయభాను, రామకృష్ణ, గుమ్మడి, రాజ్‌బాబు, అల్లు రామలింగయ్య వగైరాలు నటించారు. నిర్మాతలు-కేశినేని దశరథరామానాయుడు, ప్రభాకరనాయుడు.

· · ·

నాగభూషణం మళ్ళీ మరో చిత్రాన్ని తీస్తున్నారు. పేరు- ఒకే కుటుంబమట. పాలగుమ్మి పద్మరాజు సంభాషణలు వ్రాస్తున్నారు. ఎన్టీరామారావు, కాంతారావు, ధూళిపాళ, అల్లు రామలింగయ్య, రాజశ్రీ, లక్ష్మి నటవర్గం. దర్శకుడు- ఎ. భీంసింగ్.

పేరు మార్పులో ఎంత తేడా!

తెలుగు సినిమాలకు పేరుపెట్టడమూ వొకకళ, పేరు మార్చడమూ వొక కళ అయి కూర్చున్నది. ముందు 'పూజకొద్దీ పురుషుడు' అన్నారు, ఇప్పుడు ఈ పేరు మార్చి 'ఇద్దరమ్మాయిలు' అంటున్నారు. ఈస్ట్‌మన్ కలర్‌చిత్రం. ఇద్దరమ్మాయిల వేషాల్ని వాణిశ్రీ వేస్తున్నది. పూజకొద్దీ పురుషుడు వేషాన్ని నాగేశ్వరరావు ధరిస్తున్నాడు. ఎస్వీ రంగారావు, గుమ్మడి, రాజ్‌బాబు, అల్లు, రమాప్రభ, సూర్యకాంతం ఎక్స్‌ట్రా నటవర్గం. దర్శకుడు- పుట్టన్న.

లోకవృత్తం

(8వ పేజీ కొరవ)

ర్థించలేదు. పాలస్తీనావాసులు కాందిశీకులు గావడం మేమెన్నడూ హర్షించలేదు. కాని పెద్ద, చిన్నరాజ్యాలు అదిన్న రాజ్యాన్ని గుర్తించిన తదుపరి, బలప్రయోగంచేత దానిని కూకటివేళ్లతో పెకలిస్తామనడం సబబా?

అట్టి బలప్రయోగంద్వారా, ఇజ్రాయిల్ కొక లాభంకలిగింది. ఇజ్రాయిల్ చరిత్రను లోకం విస్మరించింది. దానిని తుదముట్టించేవారిపై ఆగ్రహాన్ని, దానిపై సానుభూతిని, వెల్లడించింది. అదికూడా జీవన్మరణ సంగ్రామం సాగించి, ఎదటివారిని లొంగదీసింది.

· · ·

రష్యన్లు ఇజ్రాయిల్‌పట్ల చేసినపనే అమెరికన్లు వియత్నాంలో చేశారు. దక్షిణ వియత్నామును చేతుల్లోపెట్టుకుని సేనావాహినిని పంపి, అక్కడి గెరిల్లాలను- ఉత్తరవియత్నాం ప్రభుత్వాన్ని లొంగదీయవలెనని అమెరికన్లు సంకల్పించారు. ఆ సంకల్పం నెరవేరలేదు, నెరవేరబోదు!

ఉత్తర వియత్నాంలోవున్న చేవ దక్షిణానలేదు. అమెరికన్ల తరంగాదు దానిని సృష్టించడానికి! అందువలన ఆ రంగాన (వియత్నాం-లావోస్-కంబోడియా) అమెరికాకు అపజయం తప్పదు.

ఎంతత్వరగా వీలైతే అంతశీఘ్రం ఆ రంగాన రాజకీయ పరిష్కారంచేసి, సేనలను మరలించుకోవడం అమెరికాప్రతిష్ఠకు హితవైనమార్గం.

· · ·

కొరియాలో దక్షిణాన చేవ వచ్చింది, సింగ్మన్‌రీ పోయిన తర్వాత! అందువలన అది ఉత్తర కొరియాను ఆర్థికరంగంలో ఢీకొనగల్గింది. అక్కడ అమెరికన్ సేనలు దానికి కాపుదలగా వుంటున్నవి.

ఆ సేనలను మరలించవలెనని ఉత్తరకొరియా కోర్కె. అమెరికా, జపాన్లతో కలిసి కుట్రలన్ని కొరియా దుష్టప్రయోగాల రాజ్యాలన్నిటినీ గుప్పిట్లో పెట్టుకుంటుందని, జాపాని మిలిటరీ పెంపును అమెరికా బలపరుస్తున్నదనీ ఉత్తరకొరియాపిర్యాదు.

అమెరికాలో అట్టి రహస్యమైన ఆలోచన వున్నదేమో? కాని జపాన్‌పట్ల రష్యా వైఖరి ఎట్లున్నది? మాస్కోలో ప్రచురించిన సమాచార గ్రంథం ప్రకారం, 50 మంది విదేశీ వాణిజ్య ప్రతినిధులలో 24 గురు జపానువారు. సోవియట్ సముద్రతీరాన యూనాబియా వరకు రైల్వే నిర్మాణం- తూర్పు సైబీరియాలో ప్రకృతిసిద్ధమైన గాస్ డిపాజిట్లను పైకితీయడం- ఈ రెండు పనులను జాపానీలకు రష్యన్లు అప్పజెప్పినారు.

ఐతే చైనా వారేమంటున్నారు? ఉత్సాహంతో ముందుకువచ్చే జపాన్ వణిక్ పుంగవులను చైనా ఆహ్వానించింది. అతి ప్రాచీనకాలంలో జపాన్-చైనా ప్రజల సంబంధాలెంత రమ్యంగా వుండినవో చైనావారు వర్ణిస్తున్నారు.

· · ·

గమనించారా? కాస్ట్రో 11 ఏండ్ల పరిపాలన తర్వాత 'మీ కిష్టంలేకపోతే దిగిపోతాను' అన్నాడని కొన్ని పత్రికలు వృత్తాంతాన్ని మన కందించినవి. కాస్ట్రో పాలన దిగ్విజయంగా జరిగిందనీ, అది అందరి మన్ననలను పొందిందనీ మరికొన్ని పత్రికలు తెల్పినవి.

పంచదార అధికోత్పత్తికై ఆయన చేసిన ప్రయత్నాలు విఫలమైనవని మొదటిరకం పత్రికలు, సంపూర్ణంగా సఫలమై పోయినవని రెండవరకం పత్రికలు ప్రకటించినవి.

ఇందులో ఏది నిజం? నిలకడమీద అదే తెలుస్తుంది. క్యూబాలో కాస్ట్రో విజయం అమెరికన్ల అవివేకం కొనితెచ్చుకున్న నేరం. ఇది 'న్యూయార్క్ టైమ్స్' ఎరుగును. ఈ రాజ్యం ఎర్రటి ప్రపంచంలో రష్యాకు మిత్రో కాకున్నా, ఈ రాజ్య రక్షణ కోసమని నౌకాశక్తిని కాస్త అధికంగానే రష్యా ఇటువైపుకు పంపింది. దీని అంతరార్థాన్ని రాజ్య సంచాలకమర్మం తెలిసినవారెరుగుదురు.

· · ·

దక్షిణాఫ్రికాకు ఆయుధాలు అమెరికా నిరాకరించినా, బ్రిటన్ ఇవ్వడానికి చెప్పే కుంటిసాకులు ఎవర్నీ మోసం చేయడం లేదు. స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాల బైవశమైవున్న అతివాదుల ఆగ్రహాన్ని మాత్రం పెంచుతున్నవి. బ్రిటిష్ రాజనీతి చిత్రంగా వుంటుంది. ఒక్కసారి సక్రమంగా వర్తించడానికి బ్రిటిష్‌వారు పూనుకోరు. ఎంతో ఆలోచించిగాని ఒక్క మంచిపని చేయరు! బహు బుద్ధిమంతులు!

రైతులోకం

(4వ పేజీ కొరవ)

తెలిసినదే. కాబట్టి భూసారాన్ని నిలబెట్టుకొని, దాన్ని పరిరక్షించుకోవాలి. సేంద్రియపు ఎరువులు, రసాయనిక ఎరువులు వుపయోగించి, భూసార యోగక్షేమాలను విచారించుకొనవచ్చును. విత్తాదిపాదువునా పైరు వుండటంవలన పురుగులు, తెగుళ్ల బాధలుకూడా వుండును. కాన సమయానికి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి. ఈ విధంగా పైన వివరించిన మేరకు బహుకృత పంటలు బహుసస్య విధానాన్ని పాటించి, రైతుల ఆలోచనలను, శక్తి సామర్థ్యాలను, ఆర్థిక వనరులను పెంపొందింపచేసుకొనవలసినదిగా కోరుచున్నాము.

బహిరంగ వేలము

శేట్ శివరాక్ మేజానపేటి అండ్ కో 14/58, రావురిది, నెల్లూరువారి కాపున మహమ్మద్ ఇస్మాయిల్ s/o సిద్దిక్, 16/112 వ్యంకరోడ్డు, నెల్లూరు. ప్రస్తుతం సబ్ ఎడిటరు, ఆంధ్రజనత, గాంధీనగర్, హైదరాబాద్ అనువారు నడుపవుండిన 4 వస్తువుల జాబితాలో వ్రాశబడిన ప్రకారము 10–7–70 తేది సరికి నోటీసు జారీ చానందున 16–8–70 తేదిన మధ్యాహ్నం 3 గం. నుండి వేలమువేయబడును.

కె. వి. రామకృష్ణారావు,
ప్రభుత్వము అనుమతించిన వేలమువారు.
11/151 సంతపేట - నెల్లూరు.

నెల్లూరు సబ్‌జడ్జికోర్టులో

E A 649 of 69 O.S 157 of 54

శేకాల సుబ్బరామిరెడ్డి —పిటిషనరు.
1. మారంరెడ్డి యశోదమ్మ వగైరాలు.
—రెస్పాండెంట్లు.

3. మారంరెడ్డి ద్వారకనాథరెడ్డికి తెలియచేయుడమేమనగా: ఈ నెంబరున జనిపోయిన మారంరెడ్డి రంగారెడ్డికి నిన్ను వారసునుగా రెస్పాండెంటుగా నుస్చా చేర్చమని పిటిషనరు పిటిషను దాఖలుచేసివున్నారు. ఇందునుగురించి నీకేమైన ఆక్షేపణయున్నయెడల హైకోర్టువారి ఎదుట 17–8–70 తేది పగలు 11 గం. హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమందు వుత్తర్వులుకాబడును.

—జి. వెంకయ్యనాయుడు, అడ్వకేటు

తాడేపల్లిగూడెం డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

T.D.M.C File O S. 168/1969

E. P. 236/1969

సత్తి సత్యనారాయణరెడ్డిగారు —వాది.
నిమ్మల నాగేశ్వరరావు —ప్రతివాది

ఈనంబరు డిక్రీబాకీ ప్రతివాదితాలూకు జప్తుచేయబడిన షెడ్యూలు దాఖరా స్థిరాస్థి 19-8-70 తేదిన హైకోర్టువారి యెదుట పగలు 11 గంటల లగాయతు వేలము కాబడును.

షెడ్యూలు: పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెంతాలూకా గణపవరం సబ్ డి॥లో చేరిన తిమ్మారావుగూడెం గ్రామంలోని ప్రతివాదితాలూకు పిరాయితి పల్లం R S. No. 44/2 ను 4-00 ట్లు, 49/3 రు ను 2-55 ట్లు 50/2 ను 4-00 ట్లు, 50/3 ను 0-59 ట్లు, 51/2 రు ను 3–21 ట్లు, 36 రు ను 3-55 ట్లు మొత్తం ను 17-90 ట్లులో ప్రతివాది తాలూకు అనిర్దిష్టపు భాయింటు 1/5 వంతు ను 3-58 ట్లున్ను నానావిధ ఫలవృక్షములు వగయిరాలు సహాయున్న.

—వి. రెడ్డెమ్మగార్, అడ్వకేటు.



ఇంటినివేశ స్థలముల విక్రయము

నెల్లూరుటౌను పెద్దహాస్పిటల్, ఇంజ నీరింగ్ ఆఫీసులు సమీపమున కొండాయ పాళెంలో చేరిన కొల్లి సుబ్బారెడ్డిగారితోట అను ప్రదేశములో షుమారు 100 అంకణ ములు యిండ్లస్థలము ఒకప్లాటు మరి 50 అంకణములప్లాటు విక్రయించబడును.

కొండాయపాళెం గ్రామంలోచేరిన పట్టా నెం. 48, సర్వే నెం. 407 రులో పై కను పరచిన ప్లాట్లున్నవి.

— వివరములకు —

ఆనం బాలిరెడ్డి.

రొంబరంవారివీధి - పత్తేఖాన్‌పేట,

నెల్లూరు.

రాజాం డి॥ ము॥ కోర్టులో

O. S. 159/69 E. P. 219/69

గుంటుపల్లి అప్పలనర్సయ్య —వాది.

బొడ్డ సూరమ్మ వరఫ్ అమ్మన్న- —ప్రతివాది.

శ్రీకాకుళంజిల్లా రాజాం సబుడి॥ వటు వర్తనం గ్రామంలో ప్రతివాదికి శ్రీకాకుళం సబుకోర్టు ఫయిలు OS 5 48 EP 60/70 నెంబరున వప్పగింత మూలంగా దఖలు పడిన యిస్తియారు షెడ్యూలు దాఖలా గు॥వి॥మెట్టు సర్వే 1వలాటు 142-7 వెటరు 11 వెటరు, సర్వే నెం 178.4, సర్వే నెం. 93-7-2 వెటర్ల సర్వే నెం 145-1 వెటరు, సర్వే నెం 172-2 వెటరు సర్వే నెం 46-2 వెటరు, సర్వేనెం 45 లో మొత్తం 7 ప్రతులు యు 2-91 ట్లు 1-174 హెక్టార్లు మెట్టున్నూ, సర్వేనెం 93-1 వెటరు సర్వేనెం 107-1, వెటరు సర్వేనెం 109-5 మొత్తం 2 ప్రతులు యు 0-66 ట్లు, 0-266 హెక్టార్లు గ॥ వి॥ వల్లంగానూ, 2వ లాటు డిటో జిల్లా పాల కొండ సబుడి॥ నరేంద్రపురం గ్రామంలో ప్రతివాదికి డిటో కోర్టు మూలంగా వప్ప గింత మూలంగా ప్రతివాది పొందిన గ॥ వి॥ మెట్టు సర్వే నెం 124, సర్వే నెం 116-2 మొత్తం 2 ప్రతులు యు 1-31 ట్లు 0-529 హెక్టారున్నూ, 3వ లాటు సర్వేనెం 92-2 సర్వేనెం 99 గ॥ వి॥ వల్లం యు 0-92 ట్లు 0-372 హెక్టారు వేలం యిస్తియారు షెడ్యూలు దాఖలా షరతులకు లోబడి పై కోర్టువారి యెదుట 8-9-1970 తేదీని పగలు 11 నుండి 5 గంటల వరకు వేలం జరుగును. గాన వలయువారు పై వేలంలో పాడుకొనవచ్చును.

లాటునెం.	ఐటం	వాదివిలువ	ఉ. ప్రైజు
1.	1	160-00	320-00
	2	200-00	400-00
	3	110-00	220-00
	4	45-00	90-00
	5	410-00	820-00
	6	155-00	310-00
	7	375-00	750-00
	8	230-00	460-00
	9	430-00	860-00
2.	1	300-00	600-00
	2	355-00	710-00
3.	1	920-00	1840-00

—రెడ్డి రామమూర్తి,

వాదితరపు అడ్వకేటు.

పసిరికలు.. కామెర్లు

భయపడపనిలేదు

డాక్టర్ సి. రామయ్యంగార్

రంగనాయకులపేట - నెల్లూరు.

కథ

కానుక

గ్రిద్దలూరు గోపాలరావు

"తాగుతాను-"

"తాగండి".

"ఇంకా తాగుతాను".

"తాగా తాగండి. ఎంత తాగితే అంత మంచిది.

"డిప్లమేట్, బ్లేక్‌నైట్, అరిస్టోక్రాట్, క్వీన్‌ఆఫ్‌స్కాట్స్, వాట్-69, ఎన్నిరకా లున్నాయో అన్నిరకాలూ తాగుతాను".

"మీరు కావాలంటే అన్నిరకాలూ తెస్తాను".

"నువ్వు తీసుకురావటం. నేను తాగ టం"– తాగటం పూర్తిచేసి ఖాళీ గ్లాసు టీపాయ్ మీద పెట్టాడు అసిస్టెంటు యింజనీరు.

వల్చనైన విద్యుత్ కాంతి వెలుగులో, బ్రాందీ వెగటువాసనలో, మాంసపు ముక్కల మసాలా ఘుమఘుమలలో, సిగ రెట్టుపొగలలో, డబ్బుకు శరీరాన్ని అందించే యువతి పొత్తులో ఆ గదిలోని వాతా వరణం మత్తుగా మరాల్గుతూవుంది. విలాసం ఐద్ధకం వదిలేట్టు వళ్లువిరచి హొయలు వడుతూ వుంది.

మరో పెగ్గుబ్రాందీ ఇంజనీరు గ్లాసులో పోసి, సోడానీళ్ళు పోశాడు కంట్రాక్టరు. అందమైన స్త్రీని చూడగానే రసికునిలో భావాలుపూరి వులికినట్టు సోడా పొయ్యగానే గ్లాసులోని బ్రాందీ బుసబుసాపొంగి గ్లాసు నిండిపోయింది. తానూ ఒకగ్లాసు నింపు కున్నాడు కంట్రాక్టరు. ప్రక్కనే అర్థ నగ్నంలో యింజనీరు పై ఒరిగివున్న యువతికోసం మరోగ్లాసు నింపాడు.

ఇంజనీరుకు గ్లాసు అందించాడు. యవ్వనం పొంగి మిసమిసలాడుతున్న యువతిలావుంది బ్రాందీనిండిన అంద మైనగ్లాసు.

"తాగండి"– అన్నాడు తానూ గ్లాసు తీసుకుంటూ కంట్రాక్టరు.

"తాగుతాను. ఏదో ఒకరోజు యీ ప్రపంచాన్నంతా యీ గ్లాసులో నింపి తాగేస్తాను". అంటూ ఒక గుక్కలో తాగేసి గ్లాసు టీపాయ్‌మీద వుంచాడు యింజనీరు.

ఒకమాంసవుముక్క అందించింది యింజ నీరుకు ప్రక్కనేవున్న యువతి.

గ్లాసు వెంబడి గ్లాసు త్రాగుతున్నాడు యింజనీరు. ప్రక్కనేవున్న యువతి అతని చెక్కిళ్ళను ముద్దాడుతూవుంది.

ఒక్కొక్క గ్లాసుతో, అంచలంచలుగా ప్రపంచం ఆవలి అంచుకు వెళ్ళిపోతు న్నాడు యింజనీరు.

"సార్"- పిలిచాడు కంట్రాక్టరు వినయంగా.

"నేను నిషాలో వున్నాను. మాట్లాడి ంచకు"- అన్నాడు చేతులు గాలిలో ఆడిస్తూ యింజనీరు.

"నైనా నగరుకు వెళ్ళే రోడ్డు..."– సగంలోనే మాట మింగేశాడు కంట్రాక్టరు.

"చూదాను. రోడ్డు పూర్తిగా వెయ్య కుండా అక్కడక్కడా గుంటలువుచ్చావు"- అన్నాడు యింజనీరు.

"రోడ్డంతావేస్తే ఎక్కువలాభంవుండదు సార్. అందువల్ల......"- నసిగాడు కంట్రాక్టరు.

మరో గ్లాసు బ్రాందీ అందించాడు.

"అలాగైతే, సూపర్‌వైజరుతో చెప్పి, రోడ్డు పుర్తంగా వేసినట్టే బిల్లుచెయ్యించు"- అన్నాడు యింజనీరు గ్లాసు పూర్తిచేస్తూ.

కంట్రాక్టరు కనుసైగ చెయ్యగానే, ప్రక్కనేవున్న యువతి యింజనీరును తన రెండుచేతుల్లోకి తీసుకొని ముద్దాడుతూ ఖుషీ చెయ్యసాగింది.

"రామాపురం రోడ్డు పని యింకా ప్రారంభించలేదు సార్"– అన్నాడు కంట్రాక్టరు.

"ఆ దరిద్రపు వూరుకు రోడ్డుకూడానా? రోడ్డు వేసినట్టే బిల్లు తయారుచేయించ వయ్యా"- అన్నాడు యింజనీరు.

పదివేల రూపాయల ఆదాయం. కంట్రా క్టరు పట్టరాని సంతోషంలో మరోగ్లాసు అందించాడు యింజనీరుకు.

అప్పటికే అర్థరాత్రి దాటిపోయింది.

కంట్రాక్టరుకారులో యిల్లుచేరుకున్నాడు యింజనీరు.

భార్య తలుపుతీసింది. తూలుతూ కారు దిగిన యింజనీరు భార్యనుచూచి స్తంభంలా అలాగే నిలబడిపోయాడు.

గౌతమబుద్ధునిలోని శాంతిరూపం ఎప్పుడూ ఆమె బంగారువన్నె ముఖంలో కనుపిస్తూ వుంటుంది. ఇప్పుడూ అదే కనిపించింది. ఆ శాంతిరూపంలోని కాంతి ఆమె మెడనుంచి జారి రెండు వక్షోజాల మధ్య నిలచిన రాళ్ళ డాలర్‌లో మెరిసింది. తెల్లని రాళ్ళమధ్య ఎర్రని రాయిలోని మెరుపురేఖ అతని కళ్లను చెదరగొట్టింది. ఆమె ముఖంలోని శాంతిరూపాన్నీ ఆ డాలర్ కాంతినీ చూడలేక తన గదిలోకి వెళ్ళాడు యింజనీరు.

ఆమెలో అందమేకాదు, ఆలోచించే శక్తికూడావుంది. ప్రత్యేకించి యీ రెండింటి వల్లే అతను ఆమెను ప్రేమించాడు, పెళ్ళి చేసుకున్నాడు.

ఆమె ఎప్పుడూ అతనివల్ల ఏ కొంచ మైనా విరక్తిభావాన్ని చూపలేదు. ఈనాడు అతనిపరిస్థితి ఆమెలో బాధకలిగించింది. ఆకాశవీధిలో హాయిగా విహరించే తెల్లని మేఘాలు వర్షారంభం ముందు నల్లబడి పోయినట్టు, హృదయ భారంలో ఆమె ముఖం నల్లబడింది. తనకు తెలియకుండానే కన్నీరుకారి సున్నని బుగ్గలమీదినుంచి దొర్లి పోయాయి.

ఆ రాత్రి ఆమె వేరేగదిలో పడుకుంది. ఉదయాన్నే భర్తగదిలోకి వెళ్ళింది. అతని మంచంప్రక్కనే నిల్చుంది భర్త ముఖంలోకి చూస్తూ.

అతను కళ్లుతెరచి చూచాడు. తెల్లని చీర, తెల్లని జాకెట్టుతో దేవకన్యలా కను పించిందామె. అమె కంఠాన్ని అంటిపెట్టు కొని వున్న తెల్లని రాళ్ళడాలరు ఆమె మెడకు ప్రత్యేక అందాన్ని కూర్చింది.

మొట్టమొదటిసారిగా అతని జీవితంలో ఆమె యిదే సౌందర్యంతో కనుపించింది. ఆ అందానికి మురిసిపోయాడు. ఆ నాడే ఆమె సొదమైన 'రాజారమణి' అనేపేరును పొట్టిగా చేశాడు. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలుకలిపి ముద్దుగా "రాణి" అని పేరుపెట్టుకున్నాడు. అతని జీవన సామ్రాజ్యానికి ఆమె "రాణి"- అని తీర్మా నించుకున్నాడు.

"గుడ్మార్నింగ్ రాణి".

ఆమె అతని ప్రక్కనే కూర్చుంది అతని కళ్లల్లోకిచూస్తూ. అతను ఆప్యాయంగా ఆమె ఎడమచేతిని తన చేతిలోకి తీసు కున్నాడు. వజ్రరాయి పొదిగిన వుంగరం చిటికనవేలికి, తెల్లరాయి ఆమర్చినవుంగరం ప్రక్కవేలికి ధరించింది. ఆ వుంగరాలు ఒక్కొక్కటి ఒక్కొక్క పళసమయంలో ఆమె అనందంకోసం బహూకరించినవి. వేలిగోళ్ళకు వేసివున్న ఎర్రరంగు (క్యూటెక్సు) సున్నగా మెరుస్తూవుంది. ఐదువేళ్ళను దగ్గరకు చేర్చాడు. వికసించి వికసించని పూమొగ్గలా కనుపించిన ఆ సున్నితమైనవేళ్లను ముద్దుపెట్టుకున్నాడు.

"ఈరోజు, నీకు నేను బహూకరించిన వస్తుకానుకలన్నీ ధరించావు. కారణ మేమిటో తెలుసుకోవచ్చా"– అన్నాడు.

"తర్వాత చెప్తాను. ముందు మీరు పళ్లు తోముకోండి. ఇంతలో కాఫీ తెస్తాను"– అంటూ ఆమె వెళ్ళింది.

అతను మంచంమీదినుంచి లేచాడు. రాణి చిలిపిగా ఎలా చిరునవ్వు నవ్వుతుందో, మాటలో ఎంత లాలిత్యము, వదాన్యము కురిపిస్తుందో, సిగ్గు ఎంత వయ్యారంగా అభినయిస్తుందో, తనపట్ల ఎంత ప్రత్యేక తను, అప్యాయతను కనుపరుస్తుందో ఆలోచించుకుంటూ పడుకున్నాడు.

ఇంతలో రాణి కాఫీ తెచ్చింది. పాచి పళ్ళతోనే కాఫీ త్రాగాడు.

రాణి అతని ప్రక్కనే కూర్చుంది. "మీతో ఒక విషయం చెప్పాలను కున్నాను"– అన్నది.

'ఒక పేమిటి. వందచెప్పు.'- అన్నాడు.

"మీరు తాగితే నాకేమి బాధలేదు. కాని మీరు తాగటంవల్ల మీ ఆరోగ్యం చెడి పోవటమేగాక, దేశ సౌభాగ్యం కూడా నాశనమవుతూవుంది. ఇంజనీర్లు యిలా కంట్రాక్టర్ల చేతిలో కీలుబొమ్మలై ప్రజా సౌకర్యాలను సర్వనాశనం చెయ్యటం సబ బుగా వుందా చెప్పండి? నిన్న పత్రికలో చదివాను. ఏదో ఒక వూర్లో యిటీవల కట్టిన చెరువుతెగి నాలుగు వూర్లు పూర్తిగా కొట్టుకపోయ్యాయట. ఆ చెరువు కట్టిన కంట్రాక్టరును, దానికి సంబంధించిన యింజ నీర్లను పట్టుకొచ్చి ఆ ప్రవాహంలో పడేశా రట. ఇంకొకవూర్లో స్కూలు బిల్డింగుకూలి పదిమంది విద్యార్థులు మరణించారట. కంట్రాక్టర్లతో యింజనీర్లు చేతులు కలుపక పోతే యీ ఘోరాలు జరిగేవేనా?... వింటున్నారా?"- అన్నది.

అతను ఆమె ముఖంలోకే చూస్తూ వున్నాడు. కాని బుర్ర ఎక్కడో పనిచేస్తూ వుంది.

"నే నెప్పుడూ కోరకపోయినా యీ రాళ్ళడాలర్లూ, వుంగరాలూ, ఈతెల్లచీరా, జాకెట్టూ మీరు నాకు బహూకరించారు. ఈ నాడు నే నొక కానుక కోరుతున్నాను. మీ ప్రశంసలు, ఋణతవరకు మీ దివ్యన ప్రేమకానుకలు, మిమ్మల్ని ఆకర్షించి ఆనందపరిచే నా యీ సుందర శరీరాన్ని మీ పాదాలముందు వుంచి ప్రార్థిస్తున్నాను. మీరు తాగాలనుకుంటే మన యింట్లోనే తాగండి. మీరు తాగినంత బ్రాందీ నేను తెస్తాను. కాని కంట్రాక్టర్లకు దాసులై దేశానికి ద్రోహం చెయ్యకండి."- అంటూ అతని పాదాలమీద వాలిపోయింది.

వారం...వారం

(3 వ పేజీ కొనసా)

రెండుకండ్లు తెరచుకుని, బాహాటంగా ఆ మ్యుతమినరాణ కమ్యూనిస్టులువావరే, ఆతదిబ్బందం పిర్యాదచేపాతుకు సాయపడ వలెను. కేరళలో ఇది వారికర్తవ్యం. ఇది జేడుమాత్ర. కాని మింగకతప్పదు. కొన్ని రుగ్మతలకు చేదుగురు మాత్రలే మందు. గత్యంతరంలేదు.

కాంగ్రెస్‌పార్టీలురెండూ రాష్ట్రాసికొక పద్ధతిలో వ్యవహరించకపోతే రెండూ పూర్తిగా నష్టమైపోతవి. అనేకరాష్ట్రాలలో రెండు కాంగ్రెసులు ఒక అగ్రిమెంటుమీద నడిస్తేగాని రాజకీయాలకు రూపంరాదు.

కమ్యూనిస్టులతో, మార్క్సిస్టులతో విడిగా కలియుడానికి పిరుదూపే ఉత్సాహం ఆత్మహత్యా సదృశం. ఎవరితోనైనా కలి యండి - అవసరమైతే - కాని అదే అవసర నిమిత్తం మీలో మీరు కూడా బలమక్కని నంచరించవలసివస్తే, తప్పక అందుకై ఉభయులు పూనుకోవలెను.

అట్లా చేయకపోతే దేశాన్ని నాశనం చేసిన అపకీర్తిని ఈ రెండు కాంగ్రెసులు పొందక తప్పదు. తస్మాత్, జాగ్రత, జాగ్రత!

* * *

సమీక్షించే కాలంలో జరిగిన మూడవ మందిపని పశ్చిమ బంగాళంలో అసెంబ్లీ రద్దుగావడం. కాని ఇంకొకటి జరూరుగా రద్దుగావలసివున్నది. అది శ్రీ ధావాన్ గవర్నరీ. ఆయన పండితుడు, శిక్షణమైన వామభావాలు కలవాడు. ఈరెండూ ఆక్షేప ణీయాలుకావు. కాని, ఈయన హయాంలో అక్కడ పరిస్థితి అదుపులోకి వచ్చేట్టు కన్పించదు.

బంగాళంలో రాజకీయ ప్రయోగశాలను నెలకొల్పడం సాధ్యంకాదు.


ఐతే ధావాన్ తర్వాత గవర్నర్ సెలెక్షన్ బహు మెళకువతో జరగవలెను. మన ప్రధాని వివేచనాశక్తికి కిటోకసవాల్!

* * *

ఇది విన్నారా? కుటుంబ నియంత్రణ జయప్రదం కావలెనని పెద్ద పారిశ్రామి కులు పట్టుపడుతున్నారు. అవును, ఎంత ఆదాయం గుమస్తాలు, మేనేజర్లు, వర్కర్లు పొందుతున్నా, పెరిగే కుటుంబాలకు చాలి చాలక, జీతభత్యాలెక్కువ కావలెనని ఆందోళన చేస్తారు. కుటుంబనియంత్రణే అట్టి ఆందోళనకు విరుగుడు. ధరలు అదు వును, మందుమాకుల విషయంలో చేసి నట్టే, ఇతర అవసరాలలో ప్రభుత్వం చేయుగల్గితే, దీనికితోడు దేశానికెంతో ఉప కారమవుతుంది.

* * *

చైనాతో సంప్రదింపులకు భారత దేశం సిద్ధంగా వున్నదని మన ప్రభువులు ప్రకటిస్తున్నారు. ఎందుకీ ప్రకటన? మావో మందహాస ప్రభావమా ఇది? మన బలం పెరిగినకొలదీ అవలివక్షాన మార్పు రాక తప్పదు. మన శాంతిప్రియత్వ వచనం బలానికి చిహ్నంగా ఎవరివారు ఎంచరు. వారి కర్థమయ్యే బాసే వేరు.



గమనిక

నగరంలో దూప్లికేటు బీడీలు కనబడుటచే బీడీ అభిమా నులు గణేష్ బీడీ లేబిల్లును గుర్తించప్రార్థన.

ఏజంటు: బాబు అండ్ కో

నెల్లూరు N A.

పో. బా. నెం. 23. ఫోను: 617.

కూనిరాగాలు

(5 వ పేజీ కారవ)

కుండిపోవాలి? ఏదైనా రెండుసూడు కాలే తెలుగల్ని ఆవుస్తకాన్ని ఎందుకు ముద్రించుకోకూడదు? ఈ రెంటిలో ఏదిబాగుంటే అది నిలుస్తుంది. లేదా రెండూ బాగలేక పోతే భవిష్యత్తులో మరొకటి వచ్చేదానికి వీలుంటుంది.

ఏమిగో ఇట్లాంటి విషయాలు పట్టించుకొనేదెవరు? చుట్టూవున్న చీకటిని తిట్టుకుంటూ కాలం గడుపుతాముగాని, చిన్న దీపం వెలిగించుకుందామనే ఆలోచనారాదు, ప్రయత్నమూ జరగదు.

• • •

ఈ మధ్య లోకలిస్టు విజయవాడలో వాకరోజుండిరావడం జరిగింది. విజయవాడ ఎన్నన్నా ఆంధ్రదేశానికి 'గుండెకాయ' వంటిది. నాలుగైదు దినపత్రికాఫీసులు, పబ్లిషింగ్ హౌసులు, లాడ్జింగ్‌హౌసులు, మదతమంచాల మకిలీలు, మురికికాల్వలు– వీటి వెనుకవున్న ఆంధ్రుల ఆధునాతన సంస్కృతికి ప్రతీక విజయవాడ. నాలో విజయవాడలో పదేళ్ళక్రితం పాత ప్రసిద్ధ పత్రికాఫీసులో పనిచేసిన అర్నెల్ల అనుభూతులు ముసురుకున్నాయి. పారిశుధ్యం మాట ఎట్లున్నా విజయవాడ గుర్తు తెలియకుండా మారిపోయింది– పాష్ హోటల్స్, బార్లతో ఈ పదేళ్ళలో బాగా నవనాగరికత బలిసిపోయిన నగరంలో– పారేసుకున్న నా పాత ప్రతిబింబాన్ని వెతుక్కోలేక పోయాను.

నా పాత విహారస్థలాలు- పాత పుస్తకాల షాపులు, కొత్త పుస్తకాల షాపులు, వీటిల్లో జీవం కనపడలేదు. కళకళలాడుతుండిన ప్రచురణకర్తలు పతనమైపోయారు. మాసిపోయిన అక్షర సంస్కృతిని అమ్మకం చేసుకోలేక అవస్థపడుతున్నారు. కొత్తపుస్తకాలు విడుదల చేయలేక కొనవూపిరితో కొట్టుకలాడుతున్నారు. లైబ్రరీల బేరసారాలు, డిస్కౌంట్ల లాలాదీలు పాటుమణిగి పోయాయి. ప్రచురణకర్తలు ఈగలు తోలుకుంటున్నారు. వ్యక్తిగతంగా జనరల్ బుక్స్ కొని చదవడమనే అలవాటు చెప్పుకోదగినంతగా ఆంధ్రులకింకా అలవడలేదు. అందుకనే మన ఆంధ్ర నగరాల్లో బ్రాందీషాపులూ, మందుల షాపుల సంఖ్యలో సగమైనా పుస్తకాల షాపులున్న నగరం వొకటీ కానరావడంలేదు. ఉన్నంతలో విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ, వరంగల్లులో పుస్తకాలకు మార్కెట్లు నిల్చివుంది. వాటిని మినహాయించిచూస్తే పుస్తకవ్యాపారానికి గిట్టుబాటే వుండడంలేదు. అందుకనే చెప్పుకోదగిన మంచి జనరల్ బుక్స్ షాపున్న ఆంధ్ర పట్టణాలు బహు తక్కువగానే వుంటున్నాయి. పత్రికల్లో సీరియల్స్ ఎక్కువైపోయిన తర్వాత నవలలకు కూడా గిరాకీ తగ్గినట్లేవుంది. ఒక ప్రసిద్ధమైన సీరియస్ జనరల్‌బుక్కు తెచ్చిపెడ్తే ఇందిది జవల్‌గా అరడజను కాపీలకు మించి అమ్ముడుపోతే వట్టు. ఆంధ్ర పాఠక మహాషుఖాశయుల సిరసాభిరుచులకు, మన బుద్ధిజీవుల పుష్టదనానికి, మన యింటెలెక్చువల్ స్థాయికి ఇదొక చిన్న నిదర్శనం. వీటన్నిటివల్ల తెలుగుదేశంలో మొత్తంమీద పుస్తక ప్రచురణ పరిశ్రమ చాలా కింది స్థాయికి నెట్టివేయబడివుంది.

ఇప్పుడు పేపరు కరువు వచ్చిపడింది. బ్లాకుమార్కెట్లోకూడా పేపరు దొరకడం లేదు, మరీ విపరీతమైన ధరలకు తప్ప. అదికూడా తీసుకునే ధరవేరు; ఇచ్చే బిల్లు మొత్తం వేరు. ఈ పరిస్థితుల్లో కొత్త పుస్తకాల ముద్రణ ఇటీవల కొంతకాలంగా స్తంభించిపోయివుంది. ఇదీ విజయవాడ పరిస్థితి. ఎమ్మెస్కో బుక్స్ వెల్లువ కూడా ఇటీవల కొంత తగ్గింది.

నెల్లూర్లో ఏనాడూ జనరల్ బుక్స్ ప్రచురణ వొక పరిశ్రమగా వర్ధిల్లలేదు– గైడ్ల వ్యాపారం తప్ప, మరో పుస్తక వ్యాపారం ఇక్కడ నిలదొక్కుకోలేదు. ఇప్పట్లో అది వీర్పడే సూచనలేదు. ఈ దోరణి చేనికి సంకేతమో కాని మొత్తానికి నెల్లూరు పరిస్థితి ఇది!

• • •

మాస్కో ప్రగతి ప్రచురణాలయంవారు కొంతకాలంగా తెలుగులో ముచ్చటైన పుస్తకాలను ముద్రిస్తున్నారు; పిల్లల పుస్తకాలు, కమ్యూనిస్టు పుస్తకాలు. ఈ మధ్యన మాక్సిమ్‌గోర్కీ 'అమ్మ' నవలను (క్రొవ్విడి లింగరాజుగారి అనువాదాన్ని) ముద్రించారు. నునుపైన కాగితం, ముచ్చటైన ముద్రణ, 392 పేజీల పుస్తకం. 3 రూపాయలకు అమ్మారు. అదే మనదేశంలో అచ్చయిన 'అమ్మ' నవల ఖరీదు 10 రూపాయలు. ఆ నాణ్యతలో వెయ్యోవంతు కూడా రాదు. ఈ ధోరణి చూస్తుంటే ఏ మాస్కోలోనో ఏ న్యూయార్క్‌లోనో తెలుగు పుస్తకాలు అచ్చువేయించుకొని తెప్పించుకోవడమే మేలా అన్పిస్తున్నది. ఆ రోజులు కూడా వస్తాయేమో!

• • •

మన 'హాలికుడు' మరుపూరు కోదండ రామరెడ్డిగారికి మళ్ళీ అకాడమీ అసైన్‌మెంట్ వొకటివచ్చింది. ఆం. ప్ర. సాహిత్య అకాడమీవారికి తెలుగు భారతాన్ని పర్వాల వారీగా ముద్రించి సలీసుగా జనానికి అందించాలనే సంకల్పం కలిగినట్లున్నది. ఒక్కొపర్వాన్ని వొక్కో పండితుడికి అప్పగించారు. మన మరుపూరుకు 'కర్ణపర్వం' అప్పగించారు. ఫుట్ నోట్సులు, పాఠభేదాలు, పీఠిక సమకూర్చడాలు యీ పండితుల పని. అచ్చువేయడం అకాడమీపని. మరుపూరు తీసుకున్న పనిని జయప్రదంగానే నిర్వహించారు. కర్ణపర్వానికి తాను వ్రాసిన 30-40 పేజీల పీఠికను టౌనుహాల్ సైకతస్థల మిత్రులకు చదివి విన్పించారు. శేషనిపించుకొన్నారు.

• • •

శ్రీ మరుపూరు మరో అసైన్‌మెంట్ కూడా చేస్తున్నారు. కేంద్ర సాహిత్య అకాడమీవారికి ఉన్నవవారి ప్రఖ్యాత నవల 'మాలపల్లి'ని సంక్షిప్తీకరించి ఇస్తున్నారు. ఈ మరుపూరు సంక్షిప్తీకరిత 'మాలపల్లి' కేంద్రసాహిత్య అకాడమీ పక్షంగా మిగతా అన్ని భారతీయ భాషల్లోకి అనువాదం చేయబడి దేశ వ్యాప్తంకాబోతున్నది.

పల్లెలు

(5 వ పేజీకారవ)

కోవూరు కొత్త ప్రెసిడెంటు

సమితి కొత్త ప్రెసిడెంటు శ్రీ కాటంరెడ్డి వెంకటరామరెడ్డి 20 తేదీ సమితి కార్యాలయానికి వచ్చిన సందర్భంలో ఒక చిన్న సభ జరిగింది. తనకు సంపూర్ణ సహకారం ఇవ్వవలసిందిగా ప్రెసిడెంటు సిబ్బందిని కోరాడట. బి. డి. ఓ. శ్రీ బి. రామచంద్రరావు దానికి హామీ యిచ్చాడట. బి. వి. శేషయ్య ప్రభృతులు ప్రసన్నసింపగా శ్రీ ఎం. వెంకటేశ్వర్లు వందన సమర్పణం చేశారు.

నందనవనం సన్మానం

కందుకూరుతాలూకా నందనవనం కొత్త సమితి అధ్యక్షులు వి. రంగరాజు, శ్రీ. పట్టాభిరామస్వామిచౌదరిగార్లను గొప్పగా సన్మానించింది. శాసనసభ్యుడు శ్రీ కోశవ్యనాయుడు సన్మానసభకు అధ్యక్షత వహించారు. రెండుమూడు వేలమంది ప్రజలు వచ్చారు. మంగళవాద్యాలతో కోలాహలంగా వుత్సవం జరిగింది. శ్రీ బుజ్జూరు వెంకట సుబ్బయ్య ప్రభృతులు ప్రసన్నసించారు. అల్లా వెంకటేశ్వర్లు వందన సమర్పణం చేశారు.

• • •

నందనవనం ముఖ్యులు స్వర్ణ రమణయ్య, బండి రామస్వామి, స్వర్ణ వెంకట సుబ్బయ్యగార్లు మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారిని చింతలపాళెంలో కలసుకొని గ్రామానికి విద్యుచ్ఛక్తిని ప్రసాదించ చేయవలసిందని, రోడ్డును వేయించవలసిందని విజ్ఞప్తిచేశారు. శ్రమదానానికి, అగ్రిమెంట్లు తీసుకోడానికి గ్రామస్థులు సిద్ధంగావున్నారని వ్రాశువ్రారు.

నాయుడుగారు తదధికారులతో సంప్రతించి ఈ రెండు పనులు సానుకూలమయ్యేట్లు చూడగలనని చెప్పినట్లు తెలుస్తున్నది. -బి. వి.

హరిజన దినోత్సవాలు

ఇంకా అప్పుడప్పుడు అక్కడక్కడ హరిజనదినోత్సవాలు జరుగుతున్నాయి.

జులై 30 తేదీ వెంకటాచలంసమితిలోని గుడ్లూరువారి పాళెంలో; పొదిలిసమితిలోని కెల్లంపల్లి, గుండ్లసముద్రం, పొదిలి గ్రామాలలో హరిజన దినోత్సవాలు జరిగాయి.

గుడ్లూరువారిపాళెం సభకు నెల్లూరు ఆర్. డి. ఓ. శ్రీ టి. సి. పాండురంగం అధ్యక్షత వహించారు. కలెక్టరు పి. ఎ. శ్రీ పి. సుబ్బయ్యశెట్టి హరిజన బాలబాలికలకు వస్త్రదానం జరిపారు; బహుమతులను పంచారు. సర్‌పంచ్ శ్రీ ఈపూరు అనంతపద్మనాభరెడ్డి గ్రామానికి రోడ్డు నిర్మించాలని; హరిజన వాడలోని పాఠశాలకు భవనం నిర్మించవలసిందని విజ్ఞప్తి చేశాడు. పబ్లిక్‌రిలేషన్స్ ఆఫీసరు శ్రీ ఎం. రమణయ్య వందనసమర్పణంచేశాడు.

పొదిలి హరిజన దినోత్సవానికి బి. డి. ఓ. శ్రీ టి. జె. శామ్యూల్ అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షుడు శ్రీ సానికొమ్ము కాశిరెడ్డి ప్రధాని ఇందిరాగాంధీ చేసిన బ్యాంకుల జాతీయంవంటి 'విప్లవాత్మక' చర్యలను కొనియాడారు. కెల్లంపల్లి సర్‌పంచ్ శ్రీ వంకాయలపాటి వెంకటస్వామి, గుండ్లసముద్రం ప్రెసిడెంటు శ్రీ కొల్లా ఆదినారాయణ, పొదిలి ప్రెసిడెంటు శ్రీ కాటూరు దినవారాయణస్వామిగారలు ఈకార్యక్రమాలలో సహకరించారు.

పంచాంగం

అల్పఖండ వృష్టిపాతం

అగస్టు 17 తేదీ వరకు శ్రావణ సిత పక్షం. మేఘావృత వాయుమిశ్ర అల్పఖండ వృష్టిపాతం.

నిర్దుష్ట ముహూర్తములు

అగస్టు 9, 13, 16, 20, 21 తేదులు గృహ వైవాహికాది ముహూర్తములు.

ఆశ్లేషకార్తె

అగస్టు 3 తేది పగలు 11-30 గంటల మొదలు 17 తేది పగలు 10-05 గం.వ. ఆశ్లేషకార్తె.

ఆగస్టు తిథులు

8 శని	షష్ఠి	రా 7-43 గం.వ.
9 ఆది	సప్తమి	రా 8-28 గం.వ.
10 సోమ	అష్టమి	రా 8-35 గం.వ.
11 మంగళ	నవమి	రా 8-21 గం.వ.
12 బుధ	దశమి	రా 7-32 గం.వ
13 గురు	ఏకాదశి	సా 6-10 గం.వ.
14 శుక్ర	ద్వాదశి	సా 4-30 గం.వ.

— నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

భూమి అమ్మబడును

నా తాలూకు కాళయకాగొల్లు గ్రామములో కోవూరు సప్లయిచానలు ఆనుకొని తోట సె 26 దులో య 4-30 స్లు (య 1కి రు 5000)న్ను, సె 29 దులో య 3-50 స్లు (య1కి రు6000)న్ను భూమి అమ్మబడును. పిల్లరు పాయింట్లు వచ్చే ప్రదేశము. సంవత్సరం పాడవున పైర్లు పెట్టుకొనవచ్చును.

—నెల్లూరు ఆదినారాయణరెడ్డి

C/o పెనుబల్లి వీరరాఘవయ్య

కాళయకాగొల్లు.

కోవూరుతాలూకా – నెల్లూరు జిల్లా.

విశారదపరీక్షా కేంద్రము

సారస్వత పరిషత్తు హైదరాబాదువారి విశారద పరీక్షలు నవంబరు 14, 15 తేదీలలో జరుగును. పరీక్షా శుల్కము ఆగస్టు 31 తేదీ వరకు స్వీకరించబడును.

-: వివరములకు :-

నాదెళ్ల స్వామిశాస్త్రి,

పరీక్షా కేంద్ర వ్యవస్థాపకులు,

బాలాజీనగర్ – నెల్లూరు 2.

ప్లౌ

(PLOUGH)

అన్ని ట్రాక్టర్లకు పనికివచ్చు బ్రిటిష ఇంపోర్టెడ్ హైడ్రాలిక్ ప్లౌలు 2 లేక 3 నాగళ్లుగలవి అమ్మబడును.

యం. సుందరరామిరెడ్డి,

C/o కిషన్ ఇంజనీరింగ్‌వర్క్సు,

ట్రంకురోడ్డు – నెల్లూరు.

FOR SALE

* * *

JAWA 0.5 MOTOR CYCLE

in good condition.

* * *

Contact:

Zamin Ryot - Nellore.

ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్, హైదరాబాదు.

రాకెట్	కామెట్	రాకెట్
హారిజాంటల్ స్లో స్పీడ్ ఆయిల్ యింజన్లు	హైస్పీడ్ డీసెల్ యింజన్ పంపుసెట్లు	ఎలక్ట్రిక్ మోటార్లు
5 H. P. 10 H. P, 11-12 H.P. 14-15 H P.	3 H P. 5 H. P. 7.5 H P.	3 H P, 5 H P. 7.5 H. P. 10 H. P.

పై ఆయిలు ఇంజన్లు, ఎలక్ట్రిక్ మోటార్లు విదేశీ ఇంజనీర్లచే నిపుణులైన పనివారలచేత తయారుచేయబడి ఫ్యాక్టరీలో 24 గంటలు టెస్టుచేసి M/s రాకెట్ ఇంజనీరింగ్ కార్పొరేషన్ (ప్రయివేట్) లిమిటెడ్‌వారు తయారుచేసి ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ వారిద్వారా ఆంధ్రప్రదేశ్ అంతటికి సప్లయిచేయబడును.

ఇంజన్లు, మోటార్లు జిల్లా మార్కెటింగ్ సొసైటీ, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరులో ప్రదర్శనమునకు వుంచబడినది. ఇంజన్లు, మోటార్లు రెడీ స్టాకులోవున్నవి. గవర్నమెంటువారు తక్కావి ఋణములకు రేటు ఆమోదించబడినది.

— వివరములకు —

యస్. నరసింహారావు, ఏజంటు,

16/501 కస్తూరిదేవినగర్ పొగతోట, నెల్లూరు-1.

పురప్రజలకు విజ్ఞప్తి

అతిత్వరలో నవీనపద్ధతులతో మీ ఆదరాభిమానమైన

"పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరీవారిచే"

ప్రజలకు అందుబాటులోయుండవలెనని ఉద్దేశ్యముతో మా మిల్కు బ్రెడ్, స్పెషల్ బ్రెడ్ రకములుగాక అధికముగా, ప్రత్యేకముగా

SALT BREAD (సాల్టు బ్రెడ్)

ను తయారుచేసి త్వరలో మార్కెట్‌కు విడుదలచేయుచున్నామని తెలియజేయుటకు సంతసించుచున్నాము కావున మా క్రొత్త సాల్టు బ్రెడ్‌ను ఎప్పటివలె ప్రజలెల్లరు విరివిగా వుపయోగించి మిమ్ములను ప్రోత్సహించుదురని ఆశించుచున్నాము.

మా సాల్టుబ్రెడ్ వెల: 400 గ్రా. 0.70

200 గ్రా. 0.35

పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరీ

సుబేదారుపేట – నెల్లూరు.

స్పీకరు రాజీనామా కారణం?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి రాజీనామాకు గల కారణాలనుగూర్చి ఇక్కడి రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు రకరకాలుగా జరుగుతున్నాయి.

ఆయన తమ ఉన్నత పదవికి రాజీనామా ఇచ్చిన తర్వాత శాసనసభ సభ్యులంతా, ఆయన సేవలను కొనియాడుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆ తరువాత ఆయన ఉపసభాపతిగారికి ఒక లేఖ వ్రాస్తూ, ఎవరిమీద కోపం, ద్వేషం, లేక దురాలోచన దుర్బుద్ధితో కాక ప్రజాస్వామిక సంప్రదాయాలను పరిరక్షించేటందుకై రాజీనామా చేయాలని నిశ్చయించుకున్నానని పేర్కొన్నారు.

సుబ్బారెడ్డిగారి భావాలను శంకించ నవసరంలేదు. కాని ఆయన రాజీనామా పెట్టడంవల్ల ప్రతిపక్షంవారు చెబుతున్నట్లు ప్రజాస్వామ్యం ముందుకు పోయిందో వెనుకకు పోయిందో చెప్పలేము.

శాసనసభలో చట్టాలు చేస్తారు. ఈ చట్టాలననుసరించి వాటి ఉద్దేశాలు నెరవేరేటందుకని కొన్ని నిబంధనలుకూడా చేస్తారు. ఈ నిబంధనాలను ప్రభుత్వం చేస్తుంది. వీటికికూడా చట్టానికున్నంత ప్రాముఖ్యత వుంటుంది. శాసనసభ ఇచ్చిన అధికారాన్ని పురస్కరించుకొని ఈ నిబంధనాలను ప్రభుత్వం రూపొందిస్తుంది. ఒకొకప్పుడు ఈ నిబంధనలు అసలు చట్ట ఉద్దేశాన్ని దాటి, ఇంకా విస్తృతంగా వుంటాయి. అలా అయితే శాసనసభ ఇచ్చిన అధికారాలను ప్రభుత్వం మీరినట్లేనన్నమాట. అలా మీరకుండా న్యాయ స్థానాలు చూస్తూవుంటాయి. కాని శాసనసభకుకూడా, ప్రభుత్వానికి దఖలు చేసిన అధికారం ఎలా వినియోగించబడుతున్నదో చూసేహక్కువుంది. అందుకే ఏ చట్టప్రకారమైనా నిబంధనావళిని రూపొందించినప్పుడు వాటిని వెంటనే శాసనసభ బల్లమీదపెట్టి సభ్యులకు లభ్యంచేస్తారు. అలాగే ఆయా చట్టాల ననుసరించి ప్రభుత్వం జారీచేసే జి. ఓ. లనుకూడా శాసనసభ్యులకు అందజేయవలసి వుంటుంది. ఇది చట్టబద్ధమైన బాధ్యత.

కాని ఈ బాధ్యతను నిర్వర్తించడంలో మంత్రులు ఎప్పుడూ జాగుచేస్తూ వుంటారు. అప్రమత్తులైన సభ్యులు మంత్రులను ప్రశ్నిస్తూవుంటారు. ఎప్పటికప్పుడు మంత్రులు ఇచ్చే సంజాయిషీలకు వేసారి, కొన్ని సందర్భాల్లో ఇలా చేయడం సభపట్ల ధిక్కారాన్ని చూపడమే నని సభాపతి అన్నారుకూడా.

అయినా ఈ జాగు జరుగుతూఉంటుంది. ఈసారి రవాణామంత్రి, పంచాయతీరాజ్యం మంత్రి, మార్కెటింగ్‌మంత్రి ముగ్గురుకూడా ఈ తప్పిదాన్ని చేసారు. క్షమాపణ చెప్పుకున్నారు. పంచాయతీరాజ్యానికి సంబంధించిన నివేదికలను గత అయిదారు సంవత్సరాలనుండికూడా అందజేయలేదన్నమాట. మంత్రుల క్షమాపణలు సభ్యులకు సంతృప్తినివ్వలేదు. వారు సభాపతి తగు చర్య తీసుకోవాలని పట్టుపట్టారు. శాసనసభ నియమావళినిబట్టి శాసనసభ ధిక్కారానికి బాధ్యులైనవారిని మందలించవచ్చును. లేదా జైలుకు పంపించవచ్చును. అలాచేయాలని ప్రతిపక్ష సభ్యులుకోరారు. ఇందులో ధిక్కారం విషయమేమిలేదని ముఖ్యమంత్రి చెబుతున్నా ఎవరూ వినలేదు.

ఇటువంటి పరిస్థితిలో సభాపతి తానే ఈ విషయాన్ని పరిశీలించి నిర్ణయం చేయమని సభాహక్కుల సంఘానికి పంపించవచ్చును. లేదా శాసనసభాధిక్కారం జరిగిందని తానే తీర్పునివ్వవచ్చును. సుబ్బారెడ్డిగారు అలాచేయక సభనే ఈవిషయమై నిర్ణయించమన్నారు. అధికారంలోనున్న ఏపార్టీకూడా తమమంత్రులకు వ్యతిరేకంగా తీర్మానించదు. అందుకే, ఇందులో ఏమైనా ధిక్కారం ఉందా అని సభాపతి వేసిన ప్రశ్నకు లేదని మెజారిటీసభ్యులు తమ వోటుద్వారా తెలియజేశారు. ఈ సభకు అధ్యక్షతవహించే అర్హత నాకు లేదని సభాపతి సుబ్బారెడ్డి ప్రకటించి, ఉపసభాపతికి సభను వప్పగించి బాక్సీ తెప్పించుకొని తాము బసచేస్తున్న "శేక్ పుర్" గెస్టుహౌసుకి వెళ్లిపోయారు.

సుబ్బారెడ్డిగారు అవలంబించిన పద్ధతి మూలంగా, మంత్రులు చట్టబద్ధంగా సభవారికి సమర్పించవలసిన కాగితాల ను వత్రాలను సకాలంలో సమర్పించకపోయి

మా హైదరాబాదు విలేఖరి

నప్పటికీ సభాధిక్కారం నేరానికి గురికారని, సభాతీర్మానంమూలంగా తేలిపోయింది. మరి సభాహక్కుల పరిరక్షణ జరిగినట్లేనా అని సందేహం కలగకపోదు.

ఏమైనా సుబ్బారెడ్డిగారు ఇప్పటికి ఎనిమిదిసంవత్సరాలనుండి అలంకరిస్తున్న సభాపతిపదవినుండి వైదొలగారు. ఈ ఎనిమిది సంవత్సరాల్లో అప్పుడప్పుడు సభ్యులతోమర్షణలుజరిగాయి. దనా,వ్యవహారాలు ప్రశాంతంగా జరిగిపోయాయి. కొన్ని రాష్ట్ర శాసనసభల్లోవలె అల్లరి అయోమయం తీవ్రంగా జరగలేదు. సభాపతిపట్ల సభ్యులందరికీ గౌరవభావం ఏర్పడింది. ఆయన ఈవిధంగా సభనుండి నిష్క్రమించడం విచారకరం.

కొంతకాలంగా సుబ్బారెడ్డిగారిలో అసంతృప్తి వున్నమాట అందరికీ తెలిసిందే. 1967 నాటి ఎన్నికల అనంతరం మంత్రివర్గంలో ప్రవేశించాలనే కాంక్ష వున్నట్లు వినికిడి. ఇటీవల ఆయన మధ్యప్రదేశ్‌కు గవర్నరుగా వెళ్తారని తెలిసింది. కాని మధ్యప్రదేశ్ నాయకులకు ఒకరెడ్డి పోయి మరో రెడ్డి రావడం (కె. సి. రెడ్డిగారు ప్రస్తుత గవర్నరు) అంతగా ఇష్టంలేదట. మద్రాసులోకూడా సర్దార్ ఉజ్జల్‌సింగ్‌ను బదలీ చేయడానికి ముఖ్యమంత్రి కరుణానిధికి ఇష్టంగా లేదట. కనుక సుబ్బారెడ్డిగారు గవర్నరు కావాలంటే మరికొంత కాలం నిరీక్షించవలసి వుంటుందట. అదీకాక కర్నూలు జిల్లాపరిషత్తు అధ్యక్షపదవి గూర్చి ఆయనకు ముఖ్యమంత్రికి మధ్య అభిప్రాయభేదాలు కలిగాయనికూడా తెలుస్తున్నది.

ఇందులో ఒక అంతర్నాటకం లేకపోలేదు. కాంగ్రెస్ సభ్యుడైన టి. చంద్రశేఖరరెడ్డిగారు ధిక్కారం ప్రశ్నపైన ప్రభుత్వానికి వ్యతిరేకంగా వోటుచేశారు. అంతేకాక- అసమర్థత పేరుతో హైదరాబాదు పురపాలకసంఘాన్ని రద్దుచేసే చట్టాన్ని మనం ఇప్పుడే ఆమోదించాం; మన మంత్రులు అసమర్థులని తేలింది కనుక శాసనసభను రద్దుచేసి అధ్యక్ష పరిపాలనను ప్రవేశపెట్టాలని సూచించారు. ఈయన పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ సోదరుడు. దీనిదావనేమి తిరుమలేశ అని అందరూ అడుగుతున్నారు.

జనవాణి

(2 వ పేజీ కొరవ)

కరాణాలచేత ప్రజలు నానాబాధలుపడ్డం రిపేర్ల పద్దులక్రింద ఖర్చు య్యే మొత్తాలు ఖర్చయిపోవడం ఆచారమైపోయింది. పోయిన ఏండాకాలం అంతా పూరుకొనుండినా, రానోయేవర్షాలవల్ల ఏమవుతుందో నసేబాధ ఎక్కువవుతున్నది. మళ్ళి ఇక్క డేదో కలిపేయవనని ఆర్. అండ్ బి. వాళ్లు ఆరంభించి చేస్తున్నారు. గడచిన రిపేర్ల చరిత్ర తెలిసినదే. మళ్లీ పునరావృత్తం కాకుండా ఈ చెరువు శాశ్వతంగా రిపేరయ్యేటట్లు చూడగలరని విశ్వసిస్తున్నాను.

పాముూరు —సి. ఎల్. ఎన్.

ఈవారం విశేషాలు

(2 వ పేజీకొరవ)

తోకూడా ఆ సంఖ్య 18 కాబోతుంది. పట్టుమని జనాభా 50 లక్షలైనాలేదు, 56 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణానికి వొక రాష్ట్రం. ఇంతకంటేకూడా పంజాబు, హర్యానా, నాగభూములు చిన్నవేగదా.

దీంతో మణిపూర్, త్రిపురలలో ప్రత్యేక రాష్ట్రోద్యమాల తీవ్రత ఎక్కువ కావచ్చు. మణిపూర్ విస్తీర్ణం ఇప్పటి నాగభూమి కంటె ఎక్కువే. వాటికి సహా ప్రత్యేక రాష్ట్రాల ప్రతిపత్తి ఎందుకు రాకుండా వుండాలి? వీటిలో మళ్లీ రాష్ట్రాల సరిహద్దు వివాదాలు మరింత ఎక్కువకాకుండా పోతాయా? దేశం లో భరతఖండానికి...జై! మేడమ్ బిల

వియత్నాం విషయంలో మనం యింకా పప్పులో కాలు వేస్తున్నా మనేందుకు తార్కాణం— మేడమ్ బిన్‌కు మనం ఇచ్చిన ఆహ్వానం. దక్షిణవియత్‌నాం (సైగాన్)తో మనకు దౌత్యసంబంధాలున్నాయి. ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వియత్నాంగ్ కమ్యూనిస్టులు తాత్కాలిక 'విప్లవ ప్రభుత్వాన్ని' నెలకొల్పారుకాని దాన్ని మనం దౌత్యరీత్యా గుర్తించలేదు. ఆ విప్లవ ప్రభుత్వపు విదేశాంగమంత్రి మేడమ్ బిన్. ఆమెను మనం ఇండియాకు ఆహ్వానించాం, ఆమె ప్రభుత్వాన్ని గుర్తించకముందే!

మన నాగ విద్రోహులు మన ప్రభుత్వంపై తిరుగుబాటు లేవదీసి 'స్వతంత్ర ప్రభుత్వాన్ని' నెలకొల్పామంటున్న వారి నాయకుడు ఫిజోకు బ్రిటన్‌లో సమర్థన లభిస్తున్నదని మనం నాలిక కొరుక్కోవడం లేదా? అట్లాంటిది ఇప్పుడు మేడమ్ బిన్‌కు మనం స్వాగతమిచ్చి దేశంలో పర్యటించనివ్వామని సైగానీయులు అక్కడి భారతీయులపై దాడిచేసి తమ అక్కసును వెళ్లగ్రక్కుకుంటున్నారు. ఇందులో తప్పేమున్నది?

అవి - యివి

● పోర్చుగల్ జైల్లో పదేళ్లకుపైగా మగ్గిన గోవా స్వాతంత్ర్యయోధుడు శ్రీ టెలోమాస్కరినాస్ (72 ఏళ్ళు) విడుదలై ఈ వారంలో స్వదేశం తిరిగివచ్చారు. తాను జైల్లో వుండగా వ్రాసిన రాజకీయ కవితలను త్వరలో ప్రచురిస్తారట.

● తూర్పు పాకిస్తానునుండి పశ్చిమ బెంగాల్‌కు ఈ సంవత్సరంలో 1 లక్ష 55 వేల మందికి పైగా శరణార్థులు వచ్చినట్లు వొక అధికార ప్రకటన. అంటే రోజుకు 15 వందలమంది చొప్పున అన్నమాట. టిబ్బెటుగాక సింహళం నుండి వచ్చే భారతీయులున్నారు; బర్మా నుండి కూడా. వీళ్లకు పునరావాస సౌకర్యాలు కల్పించడమనేది వొక బృహద్సమస్య.

● హంగరీలో భారత రాయబారిగా వొక మహిళ–కుమారి కె. వి. ముత్తమ్మ (విదేశాంగ వ్యవహారాలశాఖలో సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్నామె) నియమించబడింది.

● గతవారం లండనులో అరెస్టయిన డాక్టర్ జయంతి ధర్మతేజను లండన్ మెజిస్ట్రేటుకోర్టు బెయిల్‌నిరాకరించింది, రిమాండుకు పంపిస్తున్నారు. సెంట్రల్ బ్యాంకు లండన్ బ్రాంచి మాజీ మానేజరు సామి వకేల్ కూడా అదే జైల్లో వుంటున్నారు.



స్మృత్యంజలి

అమృతహృదయుడు, నిరాడంబరుడు,

స్నేహశీలి, పేదలపాలిటి పెన్నిధి అయిన

శ్రీ పొన్నలూరి శ్రీనివాసులురెడ్డి

అకాల మృత్యువువాతబడి 10 తేదికి సంవత్సరమవుతుంది.

ఈ ప్రథమ వర్థంతి సందర్భంలో

మా స్మృత్యంజలి ఘటిస్తున్నాము.

— ఇట్లు —

కాంటినెంటల్ మైకా ఎక్స్‌పోర్ట్సు అండ్ ఇంపోర్ట్సు కంపెనీ

కాంటినెంటల్ డ్రై ఎలక్ట్రికల్స్ సిబ్బంది, శ్రామికులు

నెల్లూరుజిల్లా జనసంఘం

నారసింహ ఫర్టిలయిజర్సు

నార్తు రాజుపాళెం

మావద్ద:

అమోనియం సల్ఫేటు - అమోనియం పాస్ఫేటు

కాంప్లెక్సులు - సూపర్ పాస్ఫేటు

నైట్రేట్లు - ఎండ్రిను - గెమాక్సిను మొదలగునవి

సరసమైన ధరలకు లభించును.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thippanaiduvari Street Nellore (A. P.)